జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 19 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు



- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ: మంత్రి నాదెండ్ల
- రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు
- ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ
- వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం
- తుపాను నేపథ్యంలో రైతులకు ఉచితంగా టార్పాలిన్ల పంపిణీ



## అలా చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహిళలకు రూ. 10 వేల చొప్పున అకౌంట్లలో వేయకపోతే జేడీయూ పార్టీకి ఖచ్చితంగా 25లోపు సీట్లు వచ్చేవి
- ఎన్నికల్లో ఇచ్చిన రూ.2 లక్షల హామీని కూటమి ప్రభుత్వం నెరవేరిస్తే తాను రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటా
- జేడీయూ పార్టీ మహిళలలకు రూ. 2లక్షలు ఇస్తానని ఆశజూపి ప్రతి మహిళ బ్యాంకు ఖాతాలలో తొలివిడతగా రూ.10 వేలు జమచేసింది

### పుట్టపర్తికి నేడు సీఎం చంద్రబాబు..

# రేపు ప్రధాని రాక

- వారిద్దరూ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- తర్వాత అన్నదాత సుఖీభవ పథకం డబ్బు కమలాపురంలో రైతు ఖాతాల్లో జమ చేయనున్న సీఎం
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్ల జమ





**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టపర్తికి రానున్నారు. బుధవారం ఉదయం ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి రానున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి చేరుకున్న సీఎం ఈ రాత్రికి అక్కడే బస చేయనున్నారు. బుధవారం ఉదయం 9.25 నిముషాలకు పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి ప్రధాని మోదీతో కలిసి శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. 10 గంటలకు సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ శ్రీసత్యసాయి మహా సమాధిని ఇరువురు నేతలు దర్శించుకోనున్నారు. అనంతరం శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం 1.15 గంటలకు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రికి - మిగతా3లో



### శబరిమలలో జనమేజనం..!

## భక్తులపై ఆంక్షలు

- ఇకపై 20 వేల మందికే స్పాట్ బుకింగ్
- ఆ సంఖ్య దాటితే.. తర్వాతి రోజు స్లాట్ కేటాయింపు
- నీలక్కల్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్
- అయ్యప్ప దర్శనానికి 6 గంటల సమయం
- కుప్పకూలి మృతిచెందిన 58 ఏళ్ల భక్తురాలు



# హిడ్మా ఎన్‌కౌంటర్...

## నేలకొరిగిన మావోయిస్టు పార్టీ అగ్రనేత



- ఎదురుకాల్పుల్లో ఆయన భార్య, మరో నలుగురు మృతి
- పట్టుకొని కాల్చి చంపారని హక్కుల నేతల ఆరోపణలు
- హిడ్మాపై రూ.కోటి.. ఆయన భార్యపై 50 లక్షల రివార్డు
- ఏపీలోని అల్లూరి జిల్లాలో గ్రేహౌండ్స్‌కు చిక్కిన హిడ్మా
- కోవర్టు ఆపరేషన్‌గా భావిస్తున్న పౌర హక్కుల సంఘాలు

## నిర్దేశించిన లక్ష్యం కంటే ముందే పూర్తికానున్న ఆపరేషన్ కగార్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో షెల్టర్ జోన్లుగా మావోయిస్టులు మార్చుకోవడం ఆందోళన కలిగించే అంశం
- మావోయిస్టులకు షెల్టర్ ఇచ్చిన వారితోపాటు సహకారం అందిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలి



## ఏఐతో అన్ని కంపెనీలపై ప్రభావం పడుతుంది

- ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు
- ఒకవేళ ఏఐ విస్ఫోటనం చెందితే, దాని ప్రభావం అన్ని కంపెనీలపై ఉంటుంది
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పెట్టుబడులు పెరుగుతున్నాయి



## నితీశ్ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు, లోకేశ్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా వారికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఇరువురు నేతలు ఈ నెల 20వ తేదీన పాట్నాకు వెళ్లనున్నారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నారా లోకేశ్ ఎన్డీఏ కూటమి తరపున ప్రచారంలో చురుగ్గా పాల్గొన్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో - మిగతా3లో





# 175 నియోజకవర్గాల్లో రైతుల పండుగ

2వ విడత అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

రాష్ట్రంలో 46.22లక్షల మంది రైతన్నలకు రూ.3077 కోట్లు

జిల్లాలో 1,95,866 రైతులకు రూ.130.20 కోట్లు

వైఎస్ఆర్ కడపజిల్లా కమలాపురం నుంచి జమ చేయనున్న సీఎం చంద్రబాబు

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విశాఖపట్నం సిఐఐ సమ్మిట్‌తో రాష్ట్రానికి పెట్టుబడుల వరద

రెండు రోజుల్లోనే 613 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




**నెల్లూరు, నవంబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** : రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో బుధవారం రైతులకు పండుగరోజు అని, రెండో విడత అన్నదాతసుఖీభవ, పిఎం కిసాన్ నిధులను రైతన్నల ఖాతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జమ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అన్నదాతసుఖీభవ - పిఎం కిసాన్, విశాఖపట్నం సిఐఐ సమ్మిట్ విజయవంతం మొదలైన అంశాలపై మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు మొదటి ఏడాదిలోనే రైతులకు అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ మొదటివిడత 46లక్షల మందికి 7వేలు చొప్పున జమ చేయగా, బుధవారం రెండోవిడత 46,22,904మంది రైతులకు రూ.7వేలు చొప్పున 3077 కోట్లు నగదును వైఎస్ఆర్ కడపజిల్లా కమలాపురం నుంచి ముఖ్యమంత్రి నేరుగా రైతుల ఖాతాలకు జమచేస్తారని చెప్పారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు నుంచి ప్రధాని మోదీ పిఎం కిసాన్ నగదును విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ రెండు కార్యక్రమాలను రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరులోని వ్యవసాయ మార్కెట్‌కమిటీ సముదాయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో తాను, అధికారులు,రైతులు పాల్గొంటారని మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 34223 మంది రైతులకు 22.95 కోట్లు జమచేయనున్నట్లు ఆయన చెప్పారు.

**విశాఖపట్నం సిఐఐ సమ్మిట్‌తో రాష్ట్రానికి పెట్టుబడుల వరద**

**రెండు రోజుల్లోనే 613 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనా దక్షతతో విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వచ్చాయని, ఇది 16నెలల సీఎం కృషిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. సిఐఐ సమ్మిట్‌కు ఒకరోజు ముందే 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం , సంతకాలు జరిగిపోవడం గర్వకారణంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిఐఐ సమ్మిట్‌లో రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం ఒక చరిత్రగా మంత్రి చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులతో నిరంతరం జరిపిన సంప్రదింపులతో ఇది సాధ్యమైందన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో ఏపీ మళ్లీ దేశంలోనే నెంబర్ వన్ అవుతోందని చెప్పారు. ఈ కోట్లాది రూపాయల పెట్టుబడుల ద్వారా దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయంటే అది చంద్రబాబు గారి పాలనా నైపుణ్యమని చెప్పారు. పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, విశాఖ సీఐఐ సమ్మిట్ స్ఫూర్తితో 2029 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధన సాకారమవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాస శివరాత్రి సందర్భంగా శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శివ పార్వతులకు విశేష అభిషేక పూజలు.....







**చాగలమర్రి , నవంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో ప్రతి నెల మాస శివరాత్రి పూజలు అమోఘం.కావున మంగళవారం మాస అధ్యక్షుడు తొమంద్రు వినోద్ కుమార్ కుటుంబసభ్యుల ఆధ్వర్యములో శివ పార్వతుల అమ్మవార్లకు ఆలయ పూజారి విశేష పూజలు జరిపించారు.పార్వతి దేవి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో వడిబియ్యం సమర్పించారు. తొమ్మంద్రు వినోద్ కుమార్ కుటుంబసభ్యుల ఆధ్వర్యములో అయ్యప్ప దీక్ష ధరించిన గురు స్వాములకు పూలహారం సమర్పించి , చందనపు కండువాలు కప్పి పూజించుకున్నారు. పూజ అనంతరం దాదాపుగా 100 మందికి పైగా అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు.పూజ అనంతరం కమిటీ సభ్యులకు , భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు , శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా చర్యలు








- కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** బందోబస్తు విధుల్లో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వ తేదీన పెండ్లిమర్రి మండలంలోని దాసరిపల్లి, వెల్లటూరు గ్రామాల పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులతో మంగళవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు విధులపై పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ ఎస్పీ సూచించారు. చుట్టూ ఉన్న కొండ ప్రాంతంలో ముమ్మరంగా కూంబింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి తప్పనిసరిగా హాజరై ఉండాలని ఆదేశించారు. వెల్లటూరు లోని హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, ప్రజా వేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్త్ విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన ) ఎం. వెంకటాద్రి, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, జిల్లాలోని, ఇతర జిల్లాల నుండి బందోబస్తు నిమిత్తం వచ్చిన డి.ఎస్.పి లు, సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దొరిచెరువుకు వెలిగల్లు నీటితో నింపుతానని ఎన్నికల నాటి హామీని నెరవేర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

గ్రామస్థులతో కలిసి దొరి చెరువుకు జల హారతి ఇచ్చిన మంత్రి మండిపల్లి

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని చింతకుంటవాళ్ళ పల్లె,పెద్దూరుకు ప్రధాన నీటి వనరైన దొరి చెరువుకు వెలిగల్లు నుండి నీటిని తీసుకొచ్చి నింపినందుకు గ్రామస్తులతో కలిసి జల హారతి ఇచ్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఇచ్చిన మాట నెరవేర్చినందుకు గ్రామస్తులు మంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా నీటితో కళకళ లాడుతున్న చెరువులు,వాటర్ షెడ్ చెక్ డ్యాములు ఈ నీరు రావడంతో గ్రామస్తులు మరియు రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## భారతదేశంలో పేదరికం నిర్మూలించామని సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్




**బద్వేల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** దళిత బహుజన గిరిజనులందరూ మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్ పిలుపునిచ్చారు. బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంవద్ద సామాజిక న్యాయం ఆత్మగౌరవం జన గణనలో కుల గణన చేపట్టాలని. కోరుతూ సిపిఐ బద్వేలు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్ మాట్లాడుతూ సిపిఐ జాతియ సమితి పిలుపు లో భాగంగా జనగణలో కులగనన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరవం పేద ప్రజలకు కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన 11 సం,, కాలంలో దళిత,గిరిజన, బహుజన. ముస్లిం.మైనార్టీ,. క్రైస్తవ.వర్గాలపై దాడులు మితిమీరి మతోన్మాద పాలన సాగుతుందని ఆయన అన్నారు. అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస. పెట్టేగి ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య. అపహాస్యం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మానవ హక్కులు సామాజిక న్యాయం సమానత్వం సౌభ్రా తత్వన్ని మోదీ ప్రభుత్వం పాతర వేసిందని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారని వెంటనే భారతదేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ఆయనకి సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్. ఏరియా సహాయ కార్యదర్శిలు పి.వి. రమణ. ఎన్.ఇమ్మానుయేల్. పట్టణ కార్యదర్శి పి. బాలు. పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. వికలాంగుల సంఘం నాయకులు బి.ఓబులేసు. ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్. కేశవులు. చెన్నయ్య. బీసీ సంఘం నాయకులు. బి. గురుమూర్తి. బీసీ రమణ. దళిత నాయకులు పి. నారాయణ. పిచ్చయ్య. కేశవయ్య. గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య. వెంకటయ్య ఓబులేసు. నాగసుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఇళ్ల పట్టాలు రేషన్ కార్డులు అందించాలి

.స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**చిన్నమండెం నవంబర్ 18 ప్రజా జ్యోతి** చిన్న మండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు అధికారులు నాయకులు దుశలవాలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.


## ముందస్తు ఎన్ సీ సీ డే సందర్భంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ఘనంగా జరిగింది




**కర్నూలు ప్రతినిధి నవంబర్ 18 ( ప్రజాజ్యోతి న్యూస్ )**ముందస్తు ఎన్సిసి డే సందర్భంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు నవంబరు 4 తేదీ ఆదివారము ఎన్సిసి డే సందర్భంగా మహానీయుడు మహాత్మా గాంధీ గారి విగ్రహం పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పనులు కర్నూల్ నగరంలో కొత్తపేట సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు సిస్టర్ స్టానిష్ లాస్ మెమోరియల్ ఇంగ్లీష్ స్కూల్ సుంకేసుల రోడ్ కర్నూలు 9 (ఏ) గర్ల్స్ బెటాలియన్ ఎన్ సి సి ఆఫీసర్లు హెచ్ఏవి లాలప్ప దివిన్ జి సి ఐ పావని అండ్ ఏ ఎన్ వో లు పి గీతాంజిని ఈ శిరీష మరియు ఎన్సిసి క్యాండేట్స్ 80 మంది పాల్గొన్నారు

# “ శ్రీ అయ్యప్ప స్వామి నూతన పంచలోహ విగ్రహానికి సంప్రోక్షణ పూజా కార్యక్రమం నిర్వహించిన మన్నేటి దంపతులు...





**ఉదయగిరి నవంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి గంగిరెడ్డిపల్లి గ్రామంలో మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలుగుదేశ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి గారు అయ్యప్ప సేవ సమాజానికి నూతన పంచలోహ విగ్రహానికి సంప్రోక్షణ గణపతి పూజ పుణ్య అవాచక కంకణ దారుణం అభిషేకం కళాస్థాపన హెూమం పూర్ణాహుతి సంప్రోక్షణ నివేదన నిరంజన కార్యక్రమాలు వేద పండితులు మరియు అయ్యప్ప గురు స్వాములు, అయ్యప్పలు అందరూ కలిసి అయ్యప్ప శరణాలతో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున వచ్చి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాలు పంచామృతాలు భక్తులకు అందించడం జరిగింది. వేద పండితులు మన్నేటి దంపతులను ఆశీర్వదిస్తూ అష్టైశ్వర్యాలు ఆయువు ఆరోగ్యాలతో నూరేళ్లు సంతోషంగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అనంతరం శ్రీ హరి హర సుతుడు శ్రీ అయ్యప్ప స్వామిని పల్లకిలో మంగళ వాయిద్యాల అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో బాణాసంచ తో కోలాట భజనలతో ఊరేగింపుగా ఉదయగిరిలోని శివాలయమునకు మన్నేటి శ్రీలక్ష్మి వెంకటరెడ్డి దంపతులు ఉదయగిరి శివాలయం చేరుకుని అనంతరం అయ్యప్ప సమాజానికి నూతన పంచలోహ విగ్రహాన్న అందించడం జరిగింది.

## కచ్చపి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఉమారామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఆమదాలవలస మున్సిపాలిటీ గేదెల వానిపేట లో ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రముఖ సంగీత కళాకారులు శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తిచే కర్ణాటక సంగీత కచేరీ చేయగా ప్రముఖ వాయులీన వాయిద్యకార్లు శ్రీ మావుడూరు సత్యనారాయణ శర్మ , మృదంగం విద్వాంసులు శ్రీ మావుడూరు సూర్యప్రసాద్ రావు వాయిద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రోటరీ క్లబ్ కార్యదర్శి జె . కె వెంకుబాబు, శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బకుపల్లి శ్రీరామచంద్రమూర్తి, శ్రీ దుర్గా శ్రీనివాస శర్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రోటరీ క్లబ్ కార్యదర్శి సంగీత విద్వాంసులు శ్రీ విష్ణుభట్ల శ్రీరామచంద్రమూర్తిని ఘనంగా సత్కరించారు.

## విద్య నేర్చిన వ్యక్తి - దేశానికి శక్తి

డా. కె. వెంకటసుబ్బారెడ్డి




**బద్వేల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ బిజీవేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో యూనిట్-2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు పెద్దిరాజుపల్లిలో అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.హెచ్. ఈశ్వరయ్య గారితో పాటు 50 మంది వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్షరాస్యత పై అవగాహన కల్పించడమే కాకుండా, చదువు మధ్యలో ఆపి వేసిన పిల్లలకు తిరిగి చదువు కోనేలా ప్రేరణ కలిగించడం జరిగింది. ఇలా చేయడం చాలా మంచిదని గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వెంకట సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక సమానత్వం మరియు ఉన్నతమైన జీవనోపాది కొరకు విద్య చాలా అవసరమని, విద్య నేర్చిన వ్యక్తి దేశానికి శక్తి అని అన్నారు. ఇందులో ప్రోగ్రామ్ ఆఫీసర్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధికి భయపడవలసిన అవసరం లేదు ప్రథమ దశలోనే నివారించవచ్చు

వైద్యాధికారి రాజేష్ కుమార్



**బద్వేల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)**కుష్టి వ్యాధిపై భయపడవలసిన అవసరం లేదని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. మండలంలోని గాండ్ల తిమ్మాయ పల్లెలో మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం, లార్వా, ఫీవర్ ,ఇంటింటి సర్వే జరిగింది. ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు, లార్వాను పూర్తిగా నివారించడం, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వైద్య సిబ్బంది వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రాగి మచ్చలు కలిగి స్పర్శ లేకుండా ఉన్నట్లయితే కుష్టి వ్యాధి అన్నారు. మచ్చలు స్పర్శ ఉన్నట్లయితే భయపడవలసిన అవసరం లేదన్నారు. ఈ సర్వే ఈనెల 17వ తేదీన ప్రారంభమైందని, 30వ తేదీతో ముగుస్తుంది అన్నారు. మచ్చలపై ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను ఇంటిపై రాయడం జరుగుతుందన్నారు. మండలంలో జ్వరాలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ప్రతి ఇంటిని సిబ్బంది సర్వే చేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి లు, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివ పార్వతుల కళ్యాణం రమణీయం......కమనీయం....



**చాగలమర్రి , నవంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో అతి పురాతన దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా వేద పండితులు కైప వేంకటేశ్వర శాస్త్రి ఆధ్వర్యములో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ఉభయదారులు తిమ్మంద్రు మల్లికార్జున రావు సతీమణి భవాని దేవి , కామిశెట్టి రమేష్ సతీమణి లక్ష్మిదేవి, బడిగెంచల చక్రపాణి సతీమణి లతామాదవి , తొమ్మంద్రు వినయ్ కుమార్ సతీమణి చంద్రకళ పాల్గొన్నారు.స్వామి వార్ల పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు.కళ్యాణం అనంతరం దాదాపుగా 1000 మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సతీమణి లక్ష్మీదేవి కుమారుడు వీరంరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జాతీయస్థాయి అవార్డు అందుకున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

దేశస్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు



**నెల్లూరు, నవంబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయస్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. 5502 జల సంరక్షణ పనులు సమర్థవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్ లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856.. ఇంకుడు గుంటలు 3,495... ఊట చెరువులు 112... చెక్ డ్యామ్లు 166.. డగౌట్ పాండ్లు.. వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512... రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54...రింగ్ ట్రెంచులు 12.. సరిహద్దు కందకాలు 34.. నీటి నిల్వ కందకాలు 14.. చెరువుల పూడికతీత పనులు 247 .. మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్యత్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం దీపాలతో మహిళలు........



**చాగలమర్రి , నవంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అవోప సంఘం అధ్యక్షుడు సుంకు రాజేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యములో శివ పార్వతులకు విశేష పూజలు నిర్వహించి కార్తీకమాస దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో అవోప సంఘం అధ్యక్షుడు సుంకు రాజేష్ , కుటుంబ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ లో ఫుడ్ కమిషనర్ ఆకస్మిక దాడులు ...



**నందిగామ:( నవంబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు, జి. కొండూరు):** నందిగామలో నెహ్రూ నగర్ గల గిరిజన బాలికల గురుకుల పాఠశాల హాస్టల్‌లో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ విజయప్రతాప్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాస్టల్‌లో ప్రభుత్వ మార్గదర్శకాలు, ప్రత్యేకించి గవర్నమెంట్ మెనూను విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు.అలాగే హాస్టల్ నందు వంట చేసే వారితో మాట్లాడి అన్నం వండినప్పుడు గంజి వంచరాదని పేర్కొన్నారు. హాస్టల్లోనే నూనె ప్యాకెట్లు, వంట సరుకులు, మంచినీరు, పలు విషయాలపై తనిఖీ నిర్వహించారు. విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించి భవిష్యత్తులో చదువుపై విద్యార్థులు ఏ విధంగా ఉండాలో, చదువుకుంటే చాలా అవకాశాలు ఉన్నాయని చదువు ఎప్పుడూ వృధా కాదని మీరంతా కష్టపడి బాగా చదువుకోవాలని మీకు అండగా విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. అలాగే హాస్టల్ తనిఖీల్లో సంతృప్తి వ్యక్తం చేశారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తే దుకాణం సీజ్ కమిషనర్



**బాపట్ల నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి స్పష్టం చేశారు. తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడిన ఆయనుగత ఆరు నెలలుగా అమల్లో ఉన్న నిషేధంపై వరుసగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు చేపట్టినట్టు చెప్పారు.ప్రజలు, వ్యాపారులు మున్సిపాలిటీ చర్యలకు మంచి స్పందన ఇస్తున్నప్పటికీ కొందరు మాత్రం నిబంధనలు పాటించడం లేదని పేర్కొన్నారు . సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే సంబంధిత దుకాణాలపై కఠిన చర్యలతో పాటు అవసరమైతే తక్షణమే సీజ్ చేస్తామని హెచ్చరించారు. మంగళవారం నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఒక దుకాణం నుంచి రెండు టన్నుల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నజీర్, కరుణ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు.

అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు..



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. నవంబర్ 18:** పాలకొల్లు శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఐదవ రోజయిన మంగళవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించారు. స్థానిక భారతీయ విద్యాభవన్స్, బి వి ఆర్ ఎం గర్ల్స్ హైస్కూల్, పి ఎల్ కే హైస్కూల్ విద్యాసంస్థల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్, లైబ్రేరియన్ వర్ధనపు శాంతకుమారి పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగా నరసింహారావు, వైస్ చైర్మన్ పీతల వెంకట ఆనంద్ కుమార్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జి.సీతారాం, పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, బైలా శ్రీధర్, సరిదే మాధవి, మజ్జి సన్యాసినాయుడు, పిఆర్ఓ ఎమ్. ఎన్. వి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

– లక్ష పుష్పాలతో అర్చన ,అభిషేక కార్యక్రమం

– వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరిశర్మ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ రహదారి సమీపంలో వెలసియున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకుని శ్రీ ధర్మ శాస్త్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి గిరిశర్మ వేద మంత్రోర్చనల మధ్య లక్ష పుష్పాలతో స్వామివారికి అర్చన ,అభిషేకం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరిపించారు. వేద మంత్రాలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఆలయ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంతో కళకళలాడింది . భక్తులు,స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఎమ్మెల్యే వసంత నేడు పర్యటన వివరాలు..



**మైలవరం:( నవంబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు, జి.కొండూరు):** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నేడు ఉదయం 10 గంటలకు మైలవరం పట్టణంలో 3 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు గ్రామంలో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చెయ్యాలి

– గంధం మోహన్ బాబు.

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్.** పెండ్లిమర్రి మండలంలో నేడు (బుధవారం, 19-11-2025) మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమాన్ని వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు.ముందుగా ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుండి పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి మెయిన్‌రోడ్డు గంగమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పక్కనే ఉన్న పొలంలో రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించనున్నారు. తదనంతరం పెండ్లిమర్రివెల్లటూరు మధ్య పెట్రోల్ బంకు వద్ద తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ సమావేశ విజయవంతం కోసం తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు విస్తృతంగా హాజరుకావాలని నాగిరెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబు పిలుపునిచ్చారు.

## జిన్నూరు శాఖా గ్రంధాలయంలో ఆకట్టుకున్న దేశభక్తి గీతాల పోటీలు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 18.** జిన్నూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు దేశభక్తి గీతాలు పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలను గాయకుడు వీఎస్ఎన్ మూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయులు, యర్రమిల్లి శ్రీరామ చంద్రమూర్తి కాటం శిరీష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలవలస తులసి రావు ఎ ఎమ్ సి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు హైస్కూల్ హెచ్ఎం శివ జ్యోతి గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సూర్యనారాయణ రాజు ఉపాధ్యక్షులు బూడి కృష్ణ కార్యదర్శి తాళాబత్తులవెంకటేశ్వరరావు ఆచంట సాయిరామ్ వల్లూరి ప్రసాద్ నాగశివరావు ఎం.వెంకటలక్ష్మి , కొల్లు వెంకటేశ్వరరావు సిహెచ్ అన్నపూర్ణేశ్వరావు గ్రంధాలయ పాలకురాలు బి జోగారత్నం పాలకొల్లు భారతీయ విద్యా భవన్ స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాదిగలపై దాడిని ఖండించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్




**కడప ప్రజాజ్యోతి నవంబర్ 18** రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం. రమేష్ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగలపై అగ్రకులాల వారు చేసిన దారుణ దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయబడింది. బండ్లమూడి గ్రామంలో మాదిగలకు చెందిన ఏసుదాసు కుటుంబ సభ్యులపై అగ్రవర్ణాలవారు రాడ్లు, కర్రలు, వేటకొడవళ్లతో దాడి చేసి హతమార్చడానికి ప్రయత్నించిన ఘటన దేశంలోనూ, రాష్ట్రంలోనూ తీవ్ర ఆందోళన కలిగించే విషయమని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు అన్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన మాదిగ బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉన్నప్పటికీ, పోలీసులు హత్యాయత్నం కేసు (సెక్షన్ 109 నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంతేకాక దాడికి గురైన బాధితులపైనే అక్రమంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ 230/2025 కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బాధితులను పరామర్శించడానికి ప్రకాశం జిల్లా వెళ్లిన రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం. రమేష్ మాదిగ మరియు బృందం ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శ్రీ కే.ఎస్. జవహర్ గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి జిల్లా కి ఫోన్ చేసి పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు.అగ్రకులాలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయకపోతే, రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని, మాదిగ ఏసుదాసు కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఎదురు బాబు హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపునిస్తోంది కాబట్టి కార్యకర్తలు చలో ప్రకాశం పిలుపుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి కె. వెంకటసుబ్బయ్య, నగర అధ్యక్షులు పైయింటి సునీల్ కుమార్, నగర కార్యదర్శి సమగాల రాజు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్, పెండ్లమర్రి మండల అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నెలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 18** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చింతకొమ్మదిన్నెలోని స్థానిక హై స్కూల్‌లో హెడ్మాస్టర్ శోభారాణి గారి ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతి విద్యార్థివిద్యార్థినులకు "గ్రంథాలయాల అవసరత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శోభారాణి గారు, ఉపాధ్యాయులు గంగాధర్ గారు, రెడ్డెన్న గారు, ఇంచార్జ్ హెడ్మాస్టర్ రామాంజుల రెడ్డి గారు, శ్రీధర్ మూర్తి గారు, గ్రంథాలయ అధికారి పి. ఇబ్రాహీం గారు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గ్రంథాలయాధికారి పి. ఇబ్రాహీం గారు మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు

## సారగూడ గ్రామ పాఠశాల మరమ్మత్తుల నాడు.నేడు నిధులు 12. లక్షల రూపాయలు మంజూరు. దుర్వినియోగం.



**అనంతగిరి మండలం. నవంబర్ 18. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్** కొంతమంది ఉపాధ్యాయులు బడికి వెళ్లరు.పాఠాలు చెప్పరు. నెలనెల జీతాలు అందుకుంటారు . ఉపాధ్యాయులు బడికి రావటం లేదని ప్రశ్నిస్తే వస్తున్నారని విద్యాశాఖ అధికారులు పత్రికా ప్రకటన ఇస్తున్నారు. ఇలా ఉంటే పాఠశాల లనిర్మాణాలు.మరమ్మతులు కొరకు నిధులు మంజూరు అయితే సక్రమంగా నిధులు వినియోగించకుండా ఉపాధ్యాయులు దుర్వినియోగం చేస్తున్నారనే రోపణలు వినిపిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. కోనాపురం గ్రామపంచాయతీ పరిధి సారగూడ గ్రామ ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తుల కొరకు అప్పటి వైయస్సార్ ప్రభుత్వం నాడు. నేడు కింద.12.లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పనుల బాధ్యత విద్యా కమిటీ. సదరు ఉపాధ్యాయుడుకుఅప్పగించింది మంజూరైన నిధులతో అరకొర పనులు చేపట్టి పాఠశాల మరమ్మత్తుల పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా విడిచిపెట్టారని సారగూడ గ్రామ ప్రజలు చెప్తున్నారు 12.లక్షల రూపాయలలో ఆరు లక్షల రూపాయలు కొన్ని పనులకుఖర్చుపెట్టినట్లువిద్యా కమిటీ చెబుతుంది తప్ప 6. లక్షల రూపాయల పనులు జరిగినట్లు కనిపించడం లేదని స్థానికులు చెప్తున్నారు పాఠశాల పరిస్థితి చూస్తే ఏ విధంగా పని చేశారో అర్థమవుతుందని పాఠశాల నిధులు పూర్తిస్థాయిలో దుర్వినియోగం చేశారని నిధులు దుర్వినియోగానికి మూలకారణం ఉపాధ్యాయుడే అనేఆరోపణ స్థానిక ప్రజల నుండి వినిపిస్తున్నాయ కొన్ని గ్రామాలలో పాఠశాల భవనాలు లేక చెట్ల కింద. పుట్ల కిందఉపాధ్యాయులు కొందరు ఉపాధ్యాయులు కొందరు పిల్లలకు విద్యాబోధన చేస్తుంటే మరికొందరు ఉపాధ్యాయులు పాఠశాలల నిర్మాణాల కోసం మంజూరైన నిధులు సక్రమంగా వినియోగించక పోవడంచాలావిచారకరమని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. నిధుల దుర్వినియోగంపై విద్యాశాఖ స్పందించి విచారణ చేపట్టి పాఠశాల మరమ్మత్తు పనులు పూర్తి అయ్యేటట్లు చర్యలు తీసుకుని సారగూడ గ్రామ గిరిజన పిల్లలకు విద్య అందేలా చూడాలని కోరారు. స్పందించిన ఎస్టీ సెల్ కమిటీ ఎక్కడైతే పాఠశాలలనూతన భవనాలనిర్మాణం.మరమ్మత్తుల కోసం మంజూరైన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరిగాయో పూర్తి సమాచారం తెలుసుకొని మండల తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ కమిటీ పర్యటించి ప్రజల నుండి వాస్తవాలు తెలుసుకొని ఫిర్యాదులు ఆధారంగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా నశాముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమం



**బద్వేల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు స్థానిక పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో నశాముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి, మునిసిపల్ అధికారులు, పబ్లిక్ హెల్త్ వర్కర్స్ పాల్గొని "మత్తు లేని భారత్ మత్తు లేని బద్వేల్" సంకల్పంతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. ఎప్పటికీ మత్తు పదార్థాలు / డ్రగ్స్ వినియోగించబోమని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర సమాజాన్ని కూడా మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండేలా చైతన్యం కలిగిస్తామని బద్వేల్ పట్టణం మత్తు లేని ప్రాంతంగా మార్చేందుకు తమ వంతు కృషి చేస్తామని దేశాన్ని మత్తు లేని దేశంగా తీర్చిదిద్దేందుకు సక్రమమైన చర్యల్లో భాగస్వాములవుతామని సంకల్పబద్ధంగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో సానుకూల శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల ద్వారా నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా బద్వేల్ కుంభగిరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి. ఈరోజు లక్ష్మీ నరసింహ స్వామి వారి మూల నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు... లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని ఆనంద నిరాశ్యుల వసతి గృహం లో నిరాశ్రయులకు పంచలు చీరలు పంపిణీ చేశారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చండి.



**కర్నూలు ప్రతినిధి నవంబర్ 18 ( ప్రజాజ్యోతి న్యూస్ )**ఇంటి బాడుగ లు కట్టలేక పోతున్నాం.ప్రభుత్వాలు మారిన పేదల సొంతింటి కల నెరవేరడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. ఈరోజు కర్నూల్ నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విశ్వనాధుని కలిసి ఇంటి బాడుగలు పెరుగుతున్నాయి, తెచ్చినప్పులకు వడ్డీ పెరుగుతుంది టీ ట్కో ఇంటి తాళాలు అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేరుతుందని నాటి నేటి ప్రభుత్వానికి అప్పులు తెచ్చి బ్యాంకులలో చలానాల కట్టి నేటికీ ఇంటి తాళాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగన్న మీనాక్షి దానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన అంకెం ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు:( నవంబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు, జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిశ ని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి, మైలవరం నియోజకవర్గం లో ఇటీవల తాను పర్యటించగా దాదాపు అన్ని లిఫ్టులు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

## ముఖ్యమంత్రి బందోబస్తు వచ్చిన పోలీసుల మధ్య ఘర్షణ



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పెండ్లిమర్రి మండలంలో రేపు జరగబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా బందోబస్తుకు వచ్చిన పోలీసులు యూనిఫామ్ వేసుకున్నది కూడా మరిచిపోయి వెల్లటూరులోని హొటల్ వద్ద రోడ్డుపై వీధి రౌడీల్లా ఒకరిపై ఒకరు గొడవకు దిగి అసభ్య పదజాలంతో దూషించుకున్నారు ఓ ఏ ఎస్ ఐ, కానిస్టేబుల్.

## మున్సిపల్ అధికారులతో సమావేశమైన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపల్ అధికారులతో మరియు రెవెన్యూ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు రోడ్ల విస్తరణ పనులు ముమ్మరం చేయాలని,రోడ్ల మరమ్మత్తులు,ప్రధాన కాల్వల యందు పూడికతీత పనులు చేపట్టి కాలువలను క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి.

## ఘనంగా 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు




**కంబదూరు నవంబర్ 18: (ప్రజా జ్యోతి) రిపోర్టర్ ఖాన్** కంబదూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు సింగల్ విండో అధ్యక్షులు పి బాబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు, బి ఆదినారాయణ, బి రామాంజనేయులు, సహకార అధికారి కే శ్రీనివాసులు, సి ఈ ఓ ముత్యాలప్ప, ఆ కార్యాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు డీలర్ రామాంజనేయులు, డీలర్ వరప్రసాద్, ఉప్పర సతీష్ కుమార్, బోయ ముత్యాలు, శ్రీనివాసులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు...

# మహిళల భద్రతే మా ప్రాధ్యానం





మహిళా రక్షణ చట్టాలపై మహిళలు, చిన్నారులు అవగాహన కార్యక్రమంలో – ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి

**దువ్వూరు, నవంబర్ 18 ( ప్రజా జ్యోతి )** మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులను నియంత్రించాలంటే ప్రతీ ఒక్కరూ మహిళా రక్షణ చట్టాలపై అవగాహన అవసరమని దువ్వూరు ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో కలిసి దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు మహిళా చట్టాలు, చిన్నారుల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అభం శుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారికి ఫోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని వివరించారు. ఇంట్లో, పాఠశాలల్లో, వీధుల్లో, పొరుగువారితో ఎదురయ్యే వేధింపులు అసభ్య ప్రవర్తన గురించి నిర్భయంగా తల్లిదండ్రులకు తెలియచెప్పి వారి నుండి మొదట రక్షణ పొందాలని తెలిపారు. ఎలాంటి వాటిని నేరంగా పరిగణిస్తాము, ఎదుటివారు మనతో మెలిగే విధానం బట్టి వారు ఏ విధమైన ఆలోచనతో మనతో ప్రవర్తిస్తున్నారు.మన శరీరాన్ని తాకే విధానం బట్టి గుడ్ టచ్-బాడ్ టచ్ అంటే ఏమిటి, నేర ప్రవృత్తి కలిగి మనతో మెలుగుతున్నారా,లేదా మంచి ఆలోచనతో మనతో ఉంటున్నారా, ఏ విధంగా స్పర్శను బట్టి అంచనా వేయవచ్చు అనేదానిపై అవగాహన కల్పించారు. అంతేకాక చదువుకునే ప్రాంతంలో, బంధువుల ఇళ్ల వద్ద, మన చుట్టుపక్కల ప్రాంతాలలో మనతో అసభ్యంగా ప్రవర్తించేవారు ఎవరు, వారి నుండి మనల్ని మనం ఏ విధంగా రక్షించుకోవాలి, అలా ఎవరైనా మనపై దాడికి పాల్పడితే పోలీసుల నుండి రక్షణ ఏ విధంగా పొందాలి అనే అంశాలపై పూర్తి చైతన్యం కల్పించారు. మహిళలు, విద్యార్థులు మౌనం వీడి ముందుకు వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకోవాలి. మీరు ఎదుర్కొంటున్న సమస్యను ధైర్యంగా చెప్పినప్పుడే పూర్తి భద్రత అందించగలమని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల
అనంతరం వీధి వీధిన ప్రచార కార్యక్రమం
జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల లవకుమార్



**రాయచోటి నవంబర్ 18 ప్రజా జ్యోతి** డిసెంబర్ 6,7 తేదీలలో కడప నగరం లో జరిగే సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల లవకుమార్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కార్పొరేట్, మతతత్వ, మనువాద శక్తులను ప్రతిఘటిద్దాం సమానత్వం సౌభ్రాతృత్వం, ప్రాంతీయ తత్వం ప్రజాస్వామ్యం వర్ధిల్లే ప్రజల ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మిద్దాం అనే నినాదంతో డిసెంబర్ 6, 7 కడప నగరం లో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీ ప్రకారం ప్రత్యేక హోదా ఇవ్వాలని అలాగే రాయలసీమ ఉత్తరాంధ్ర లాంటి వెనుకబడిన ప్రాంతంల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లో ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన కోరారు. 590 జీవో నెంబర్ ను రద్దు పరచి, ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ ఆపి వైద్య విద్యను పరిర క్షించి, పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయవద్దు అని పేర్కొన్నారు.రద్దు. విద్యారంగ ప్రైవేటీకరణ నిలిపివేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి పరిశ్రమలలో 80% ఉద్యోగాలని ఆయన కోరారు నిరుద్యోగ యువతకు ప్రతినెల 5000 రూపాయలు నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్ని రంగాల కార్మికులకి ఈఎస్ఐ పిఎఫ్ లను వర్తింపుచేయాలి, అలాగే ఆదివాసి ప్రాంతాలలో 1/170 యాక్ట్ ను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు జాతీయ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని ఇదే తరహాలో పట్టణ ఉపాధి హామీ కార్మిక చట్టాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు సన్నీ కుమార్,సిద్దు,హనీఫ్, శ్రీనివావాస్ నాయుడు,వేణు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో కులగణన చేపట్టాలి

దళితులు, మహిళలు,గిరిజన మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
సామాజిక న్యాయం, సమానత్వ సాధనకోసం నిరంతరం పోరు
అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ –ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన




**రాయచోటి నవంబర్ 18 ప్రజా జ్యోతి** జనగణనలో కులగణన చేపట్టాలని దేశంలో దళితులు, మహిళలు ,గిరిజన మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలిని ,సామాజిక న్యాయం, సమానత్వ సాధనకోసం నిరంతరం పోరు సాగిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగిరి .సాంబశివ తెలిపారు.సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం పీలేరు అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ –ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మకోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయని పేర్కొన్నారు. ఆర్ఎ.ఎస్.ఎస్. సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనని తెలిపారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని, ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయని పేర్కొన్నారు.సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ ,దళిత సంఘం సీనియర్ నాయకుడు గట్టప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయని తెలిపారు. గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారని వివరింవారు. తెలంగాణలో చేపట్టిన విధంగా రాష్ట్రంలోను జనగణనలో కులగణప చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు , ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు లౌకిక వ్యవస్థను కాపాడేందుకు నడుంకట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, సౌభాతృత్వానికి పాతర వేస్తున్నారని అన్నారుప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పేరుతో ముందుకు వెళ్లడం లేదని.. పేదలు, కార్మికులు, వ్యవసాయ రంగాల పరిస్థితి చూస్తే దేశం తిరోగమన దిశలో నడుస్తోందని అన్నారు.కొద్ది మంది కార్పొరేట్ల ప్రయోజనాల కోసం విధానాలు రూపొందించడం వల్ల సామాన్య ప్రజల జీవితాలు మరింత కష్టాల్లోకి వెళ్లాయని.ఈ పరిస్థితిని మార్చడం కోసం ప్రజాస్వామ్య శక్తులు, వామపక్షాలు బలపడటం అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహయ కార్యదర్శి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మలతోటి నరేష్, ఆటో యూనియన్ నాయకులు బోదేశావల్లీ,రాజమ్మ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.వి.రమణ ,దాము శైపుల్లా, వెంకటేశ్,హరి తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ను అందచేస్తున్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్



**దొర్నిపాడు నవంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు గ్రామానికి చెందిన దుర్వేసి నాగేంద్ర గత కొద్ది రోజుల క్రితం చింతకుంట్ల గ్రామం వద్ద బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది. నాగేంద్ర కు టిడిపి సభ్యత్వ నమోదు ఉండడం వలన టిడిపి పార్టీ నుంచి ప్రమాద బీమా తరుపున ఇన్సూరెన్స్ 5 లక్ష ల రూపాయల చెక్ మంజూరు కావడం జరిగింది,టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి చేతుల మీదుగా నాగేంద్ర భార్య దుర్వేసి లక్ష్మి కి ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడుకు మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో (స్త్రీ శక్తి దివాస్) ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి



**గుంతకల్లు నవంబర్ 18 (ప్రజా జ్యోతి):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో ఝాన్సి లక్ష్మిబాయి జయంతి సందర్భంగా (స్త్రీ శక్తి దివాస్) భాగంలో విశ్వ భారతి పాఠశాలలో సెమినార్ నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 19న ఝాన్సీ రాణి లక్ష్మీబాయి జయంతి సందర్భం గా ఆమె త్యాగాన్ని, వీరత్వాన్ని స్మరించుకుంటూ జయంతిని నిర్వహించడం జరుగుతుంద ని, ఆమె భారత స్వాతంత్ర్య సమరయోధులలో ప్రముఖ మైన మహిళ,ధైర్య సింహంలా ప్రసిద్ధి చెందిందని,.భారత స్వాతంత్ర్య పోరాటంలో గొప్ప మహిళా యోధురాలిగా చరిత్ర లో చిరస్థాయిగా నిలిచారు. అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి బాల యేసువ ఏబీవీపీ కార్యకర్తలు మంజునాథ్, సాయి,వేణు పాల్గొనడం జరిగింది.

## ప్రజల సొమ్ము వృధా కాకుండా రిలే నిరాహార దీక్షలు చేసి ఎగ్జిబిషన్ డబ్బు 55 లక్షలు రాబట్టిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదములు

– రాచమల్లు



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గత 12 రోజులుగా నిర్విరామంగా నిరాహార దీక్షలు చేసి మునిసిపల్ ఖాజానాను భర్తీ అయ్యేలా సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేసిన వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ డబ్బును గుత్తేదారుడు నుంచి ఇప్పటివరకు 55 లక్షల రూపాయలని మున్సిపల్ ఖజానాలో జమ చేయడం జరిగిందని, ఇంకా జీఎస్టీ కి సంబంధించిన సుమారు 34 లక్షల డబ్బును గుత్తేదారుడు చెల్లించిన సందర్భంగా, తాత్కాలికంగా దీక్షలకు విరామం ప్రకటిస్తున్నామని, మిగిలిన ప్రజల డబ్బు కట్టేవరకు కోర్టు ద్వారా పోరాటం చేస్తామని అవసరమైతే ప్రొద్దుటూరు వై.యస్.ఆర్.సి.పి తరపున మళ్లీ శాంతియుత వాతారణంలో నిరాహార దీక్షలకు పూనుకుంటామని అన్నారు.

## హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడి అమానుషం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ , ఆర్గనైజేషన్ సెక్రటరీ,పామిడి చెన్నకేశవరెడ్డి శనివారం రోజు హిందూపురం పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై టిడిపి రాక్షసముకలు చేసిన దాడిని ఖండించారు. హిందూపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇవ్వడానికి బయలుదేరిన అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రాం రెడ్డి ని మరియు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ని పోలీసులు దిగ్బంధించి హిందూపురానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. హిందూపురానికి వెళ్లడానికి ప్రత్యేక వీసా ఏమైనా కావాలా అని పామిడి చెన్నకేశవరెడ్డి ఆరోపించారు. అదేవిధంగా టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఒకటే చెబుతున్నాము ఈరోజు మీరు ఏదైతే చేస్తారో దానికి కచ్చితంగా రేపు పొద్దున్నే ప్రతిఫలం ఉంటుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో, పామిడి పట్టణ కన్వీనర్ నాగూర్, ఈశ్వర్ రెడ్డి , వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, పామిడి సూరి, సర్పంచులు, చంద్రశేఖర్ రెడ్డి, నారాయణస్వామి, రామ్మోహన్ రెడ్డి, నరసింహ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మీసాల రామచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి, సాకే ఓబులేసు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మండల సుధాకర, నారాయణస్వామి, పట్టణ ఉపాధ్యక్షు, తుల్లా,బాయ్, శివ రాథోడ్, మైనార్టీ అధ్యక్షుడు, ఎర్ర గౌస్, సల్లుద్దీన్, అన్వర్ బాయ్,సాలెహ, బాబా సాబ్,రజాక్, నీలకంఠ రెడ్డి, ఎర్రగుడి శాషావాలి, రామ్మోహన్ రెడ్డి, మహేష్ రెడ్డి, సింగరప్ప,టౌన్ యూత్ ప్రెసిడెంట్, వినోద్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు , శీన, విభూది కాశీం, బాలకృష్ణ, గొల్ల శివ యాదవ్, స్టోర్ డీలర్ రమణ, చాకలి,సుంకన్న, వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ??

# క్రమశిక్షణ మరియు నిబద్ధతతో క్రీడల్లో పాల్గొని దేశ స్థాయికి చేరుకోవాలి





**: గుమ్మనూరు నారాయణ స్వామి**

**గుంతకల్లు నవంబర్ 18 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణ మరియు నిబద్ధతతో క్రీడల్లో పాల్గొని దేశ స్థాయికి చేరుకో వాలి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి విద్యార్థులకు తెలిపారు .మంగళ వారం గుంతకల్లు మండలం తిమ్మా పురం గ్రామం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 అండ్ 17 బాల బాలికల గుంతక ల్లు మండల ఇన్చార్జి గుమ్మనూ రు నారాయణ స్వామి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశనుండే చదువుకు సమానంగా క్రీడాలలో కూడా పాల్గొనాలని విజయాలు సాధించినప్పుడు ప్రభుత్వం ద్వారా సహకారంతో సర్టిఫి కెట్లతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుంది. అలాగే ఇక్కడ విజయం సాధిం చిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనా వారందరికీ శుభా కాంక్షలు మరియు ఆల్ ద బెస్ట్. ఎందుకంటే 21వ తేదీ జరగబో యే రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీ లకు పాల్గొనే విజయం సాధిం చాలని కోరుకున్నారు. తల్లిదం డ్రులు,గురువులు ప్రభుత్వం మీకు ఇస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని, క్రీడల్లో ఎప్పుడు క్రమశిక్షణ, నిజాయితీ చాలా ముఖ్యం అవే మీకు ఉన్నత స్థాయిని చేరుస్తాయి అని అన్నారు.ఈ ఈ సైక్లింగ్ పోటీలో విజయం సాధించిన 16 గురు విద్యార్థు లకు గుమ్మనూరు నారాయణ స్వామి మెడల్స్ వేసి సత్కరిం చారు.అలాగే మొదటి స్థానం లో వచ్చిన 4 విద్యార్థులకు 1500 రూపాయలు, మిగతా 12 మందికి వెయ్యి రూపాయ లు చొప్పున బహుమానం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బరాయుడు, అనంతపూర్ డిస్టిక్ సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె సోమశేఖర్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామప్ప,బొమ్మన హాల్ ఎంఈఓ మల్లికార్జున్, ట్రైనింగ్ ఎస్ ఐ రమాదేవి, తిమ్మాపురం హెచ్ఎం నారాయణ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, గుంతకల్లు మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# టీటీడీసీలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం, నవంబర్ 18 :(ప్రజాజ్యోతి ప్రతినిధి) –** టీటీడీసీలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి మరికొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సీడాప్ వారి ఆధ్వర్యంలో నగరంలోని పంగల్ రోడ్ లో ఉన్న టీటీడీసీ సెంటర్ లో నిర్వహిస్తున్న స్కిల్ కాలేజ్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీటీడీసీ యొక్క పరిసరాలను మరియు తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులతో సంభాషించారు. శిక్షణ యొక్క ప్రాముఖ్యత మరియు నైపుణ్యం విశిష్టత గురించి వివరించారు. శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థుల నుంచి శిక్షణ ఎలా ఉంది, భోజనం, వసతులు ఎలా ఉన్నాయనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కాలంలో ఏకాగ్రత వహించి శిక్షణ తీసుకొని ఉపాధి పొంది స్వశక్తి మీద నిలబడి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని, పదిమందికి ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఈ ప్రోగ్రాం గురించి విద్యార్థులు తమ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతకు కూడా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ సంస్థ పథక సందాలకులు టి.శైలజ, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.సూర్యనారాయణ, డిపిఎం ఫైనాన్స్ సత్యనారాయణ, ఏపీఎం శ్రీనివాసులు, డిఎస్టివో ప్రతాప్ రెడ్డి, సిడాప్ సిబ్బంది పాల్గొన్నారు.



# తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.

**మండలంలోని 13 చెరువులకు హంద్రీనివా ద్వారా నీళ్లు నింపాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పోరుబాట.**





**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని, మండలంలోని 13 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీళ్లు నింపి రైతులకు పంట కాలువల ద్వారా నీరు అందించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జీపు జాతను నిర్వహించారు. తుగ్గలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద మొదలైన జీపు జాత ను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం డి ఆనంద్ బాబు, మాజీ ఎం ఎల్ ఏ ఈశ్వరరెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు.సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన జాత కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలం లో ఎక్కడా లేనివిధంగా 54 గ్రామాలు ఉన్నాయని, 54 గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతోందన్నారు. సమస్య పరిష్కారానికి మండలంలో 13 చెరువులు ఉన్నా.. వాటిని హంద్రీనీవా ద్వారా నింపి పంట కాలువలు తీసి రైతులకు నీళ్లు ఇవ్వాలన్న ప్రాథమిక జ్ఞానం కూడా పాలకులకు లేకుండా పోయిందన్నారు. గిరిగిట్ల అమీనాబాద్ మధ్య 101 ఎకరాలు తీసి ఏళ్లు గడుస్తున్నా గుంతగా మిగిలిపోయిందని, మదనాంతపురం డ్యాం లాగా డ్యాం నిర్మించాలన్నారు. రాంపల్లి చెరువు ను మినీ రిజర్వాయర్ గా నిర్మించి చుట్టుపక్కల వుండే 15 గ్రామాలకు నీళ్లు అందించాలన్నారు. పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పేరుకు మండల కేంద్రమే తప్ప మండలంలోని విద్యార్థులు 10 తరువాత కాలేజీ చదువులకోసం బయటకెళ్ళాల్సిన పరిస్థితి ఉందన్నారు. మండల కేంంద్రం లో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి, ప్రాథమిక వైద్యశాలను 30 పడకల ఆసుపత్రి గా మార్చాలన్నారు. పత్తికొండ నుండి గుత్తికి వెళ్లే ప్రధాన రహదారిలో ఏగ్రామం వచ్చినా ఆ గ్రామం లో ఉన్న రోడ్లు గుంతలమయంగా ఉన్నాయన్నారు. ఎర్రగుడి గ్రామం లోని ప్రజలు ఏకంగా జాతాతో కలిసి తమరోడ్డు గుంత పుడ్చాలని కోరుతూ ఎర్రగుడి ఈశ్వరరెడ్డి స్థూపం ముందు రోడ్డు పై అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. జాతా తుగ్గలి, జొన్నగిరి, జాప్లాతాండా, లక్ష్మి తాండా, గిరిగిట్ల, పగిడిరాయి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లె, గొల్లవాణిపల్లే, చిన్నంపల్లె, రామలింగాయపల్లె, సెంటర్ ఎక్స్ రోడ్డు, రాంపల్లె తదితర గ్రామాల గుండా సాగింది. ఆయా గ్రామాలలో జరిగిన సభలను ఉద్దేశించి సిపిఎం మండల నాయకులు కొండారెడ్డి, రంగస్వామి, రంగరాజు, గంగాధర్, శీను, నారాయణస్వామి, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పెద్ద కుట్ర


**పేదలకు మేలు చేయాలనే వైఎస్ జగన్ ఆలోచన గొప్పది**

**మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**



**ప్రజా జ్యోతి తుగ్గలి** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పెద్ద కుట్ర అని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మండిపడ్డారు. మంగళవారం ముక్కెళ్ల గ్రామంలో స్థానిక వైయస్సార్సీపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా విద్యార్థులు, యువత సంతకాలు చేయడంతో పాటు చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయం పట్ల వారి అభిప్రాయాలను సైతం రాయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బాబు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వ వైద్య కళాశాలల విషయంలో వైఎస్ జగన్ ఆలోచన చాలా గొప్పదని పలువురు అభిప్రాయపడగా, ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం వెనక్కు తీసుకోవాలని కొంతమంది రాయడం గమనార్హం. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి విజన్ ఉన్న నాయకుడన్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలని, ఆ కళాశాలకు అనుబంధంగా సూపర్స్పెషాలిటీ ఆస్పత్రి ఉండాలని భావించి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి తీసుకురాని విధంగా రాష్ట్రానికి కొత్తగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు తీసుకొచ్చారన్నారు. మూడేళ్లలో 7 మెడికల్ కళాశాలలను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. తక్కిన 10 కళాశాలలు 30 నుంచి 70 శాతం పనులు పూర్తి చేశారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ ప్రజా ఆస్తినంతటినీ ప్రైవేట్కు ధారాదత్తం చేయాలని కుట్ర పన్నిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజాభీష్టమే గొప్పదని, మెడికల్ కళాశాలల అంశంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దికేర జడ్పిటిసి మురళీధర్ రెడ్డి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, మార్కెటెడ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జిట్టా నగేష్ యాదవ్, బసిరెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి, రామకొండ చంద్రశేఖర్ రెడ్డి, మారెళ్ళ లింగన్న, వడ్డే గోపాల్, ఎంపిటిసి జల్లా సుంకన్న, స్థానిక వైసిపి నాయకులుబండపల్లి చంద్రన్న, బండపల్లి వెంకటేశ్వర్, గోవర్ధన్ రెడ్డి, గిడ్డయ్య, ఉప్పర రంగన్న, గొల్ల వెంకటేష్, గొల్ల సూరి,నా నేపటి , భోగమునెప్ప, తువదొడ్డి నడిపి వెంకటేష్ , లక్ష్మణస్వామి, చిరంజీవి, రామానాయుడు, ఎర్ర మునెప్ప, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో కాలు మోపుతున్న కార్య దక్షుడు నవ్యాంధ్ర నవనిర్మాణ రూపశిల్పి చంద్రబాబు



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం లో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి రేపు మధ్యాహ్నం హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అన్నదాత సుఖీభవ నిధుల విడుదల రేపు 19వ, తేదీ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్న సందర్భంలో చంద్రబాబు నాయుడు మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో నిధుల విడుదలకు శ్రీకారం చుడుతుండటం విశేషం. కేంద్ర ప్రభుత్వం కూడా అదే రోజున పీ.ఎం. కిసాన్ నిధులను విడుదల చేయడం గమనార్హం. అలాగే ఉద్యానవన పంటల సాగు ను ప్రోత్సహించడం లక్ష్యసాధన కోసం ప్రభుత్వం సబ్సిడీలు అందించడం, రైతులకు సాంకేతిక శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు ప్రభుత్వం చేపడుతున్న సందర్భంలో మండల కేంద్రమైన పెండ్లిమర్రి పరిసర ప్రాంతాల్లో ఉద్యానవన పంటల సాగును చేస్తున్న రైతులతో, అలాగే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు చేపడుతున్న రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడతారని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో చివరిగా ఏర్పాటుచేసిన వేదికపై అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేసి, కార్యకర్తలతో సమావేశం అవుతారని తెలుస్తోంది.

## 19న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పీ



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలంలో రేపు జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా డిగ్రీ కళాశాల ఆవరణంలో బందోబస్తు గురించి పలు సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్.

## పేదలకు సొంతింటి కల నిజం చేసిన కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే పుట్టా



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలని ఉదేశ్యంతో కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి (అర్బన్) ప్రతి లబ్ధిదారునికి 2 లక్షల యాభై వేల రూపాయల అమౌంట్ మంజూరు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మొదటి విడతలో మైదుకూరు మున్సిపాలిటీ నందు దాదాపు 222 మంది ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. ఇవాళ శెట్టివారిపల్లె గ్రామం నందు 41 మంది నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేయించి, ధ్రువీకరణ పత్రాలను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లిపోగు లక్ష్మీదేవి అనే లబ్ధిదారుని ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేద వాడికి సొంతిల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజా రత్నం, ఎమ్మార్వో నరేంద్ర , మునిసిపల్ కమీషనర్ రంగ స్వామి, ఎమ్మార్వోసంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్ 29 30 తేదీలలో సిఐటియు జిల్లా మహాసభలు.




**పోడూరు, నవంబర్18,ప్రజాజ్యోతిన్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో సిఐటియు 13వ మహాసభలు నవంబర్ నెల 29 30 తేదీల్లో జరుగుతాయని జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ వెంకటేశ్వరావు తెలిపారు. సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో భారీ వర్షాలు తుఫాను కారణంగా వాయిదా పడిన మహాసభలు ఈనెల 29,30 తేదీల్లో జరపాలని జిల్లా సెక్రటేరియట్ నిర్ణయించిందన్నారు . ఆ మేరకు మహాసభల నిర్వహణకు అవసరమైన సన్నాహాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. 300 మంది హాజరయ్యే ఈ మహాసభలకు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్ లు పాల్గొంటారన్నారు. ప్రతినిధులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాసభలలో కార్మిక సమస్యలు, చట్టాలు, హక్కులు వంటి అంశాలపై మహాసభలు చర్చించి తీర్మానాన్ని ఇస్తాయని, రానున్న కాలంలో తీసుకున్న కర్తవ్యాలు అమలు చేసేందుకు మహాసభలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహ్వాన సంఘం కోశాధికారి నాగిశెట్టి గంగారావు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించండి





**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరిప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పిల్లలను ఏమి తిన్నారని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ, చాలా శుభ్రంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... ప్రతి రోజు ఇదే విధంగా ఉండాలని కలెక్టర్ అంగన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు... కిచెన్ గదిని పరిశీలిస్తూ కోడిగుడ్ల స్టాక్ వచ్చినపుడు వాటిని చెక్ చేసుకొని తీసుకోవాలని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు.. ప్రతి రోజు పిల్లలకు పాలు ఇస్తున్నారా అని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు? ఈరోజు ఎంతమంది వచ్చారు?వారికి మెనూ ప్రకారమే భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.....

**పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... క్రమశిక్షణతో చదువుకోవడం, పాఠశాలలో ఉపాధ్యాయుల సూచనలు పాటించడం ద్వారా విజయాన్ని సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు .. ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారు? భోజనం రుచిగానే పెడుతున్నారా?ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు..

**మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం రుచిగా అందించాలి**

అనంతరం వంట గదిని పరిశీలిస్తూ రాగి జావ కొంచెమే చేశారు ఎందుకు అని ప్రశ్నించారు. పిల్లలు కొంతమంది మాత్రమే తాగుతున్నారు సిబ్బంది చెప్పగా విద్యార్థులందరికీ సరిపడే విధంగా రాగి జావ తయారుచేసి, అందరూ తాగే విధంగా పిల్లలను ఒప్పించాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన రుచి చూసి, భోజనం రుచిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.. మండల విద్యా శాఖాధికారి తరచుగా పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం రుచిగా ఉండేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. మెనూ ప్రకారం రుచి, శుచి తో కూడిన మధ్యాహ్న భోజనం వడ్డించాలని పాఠశాల హెడ్మాస్టర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జ్యోతి, ఎమ్ఈఓ తిమ్మారెడ్డి, విజయకుమారి, హెడ్ మాస్టర్ నజీర్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు..

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతి గ్రామం ఆధ్యాత్మికంగా ఐక్యంగా మారాలి

– స్వామి ఆనంద్



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా శ్రీ అవధూత కాశి నాయన మండలం మిద్దెల గ్రామంలో మాస శివరాత్రి సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది గత 10 రోజుల నుండి 20 గ్రామాలలో మహా రుద్ర పూజలు నిర్వహించడం జరిగినది గ్రామాల ఐక్యత కోసం నమకం నమకం మానవుల కోసం పశుపక్షాదులు జీవనదుల కోసం రుద్ర పూజలు ఏర్పాటు చేశామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు పరమ పూజ్య శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ శిష్యులు స్వామీజీలు వేద పండితులచే రుద్ర పూజలు నిర్వహించామన్నారు ప్రతి గ్రామంలో కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ చేస్తున్నటువంటి సేవలు గురించి భారత దేశంలో అనాదిగా వస్తున్న సనాతన ధర్మం గురించి మన సంస్కృతి సంప్రదాయాలు కట్టుబాట్లు స్త్రీ యొక్క గొప్ప గుణాల గురించి భారతదేశం యొక్క వేదాలు భగవద్గీత రామాయణం ఎందరో మహర్షుల గొప్పతనం గురించి తెలియజేయడం జరిగిందన్నారు రవిశంకర్ గురూజీ లక్షలాది మందితో సత్సంగాలు ఏర్పాటు చేసి ప్రపంచ శాంతి కోసం నాలుగు దపాలుగా 40 లక్షల మందితో అమెరికాలో సత్సంగం ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే అని తెలిపారు సంస్థ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా వేద పాఠశాలలు నిరుపేద తల్లిదండ్రులు లేని విద్యార్థిని విద్యార్థులకు వసతి కల్పించటం మనిషి ఆరోగ్యంగా ఉండడం కోసం పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ హృదయం నుండి ఉద్భవించిన సుదర్శన క్రియ నేర్చుకొని కోట్లాదిమంది ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు స్వామీజీలకు బుసిరెడ్డి వెంకట్రామిరెడ్డి విశ్రాంత ఆర్మీ పిట్టికుంట వారు వసతి కల్పించడం భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసిన రుద్ర పూజలు నిర్వహించడానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ప్రజలకు దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే 10 రోజుల నుండి నిరంతరం పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన స్వామి ఆనంద్ వేద పండితులు చంద్రశేఖర్ శర్మ మున్నతివారి శర్మ లకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేసిన బి యస్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ప్రజలు దాతలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్,తమిళనాడు లలో పర్యటించనున్న ప్రధానమంత్రి మోదీ

**కోయంబత్తూరులో దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సుకు శ్రీకారం**

**9 కోట్ల రైతులకు ?18,000 కోట్లు పంపిణీ**

**పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న ప్రధాని స్మారక నాణెంస్టాంపుల విడుదల**



**అనంతపురం నవంబర్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నవంబర్ 19న ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడులలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మరియు కోయంబత్తూరులో పలు ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న ప్రధాని ఉదయం 10 గంటల ప్రాంతంలో ప్రధాని పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పవిత్ర మందిరం మరియు మహాసమాధిని సందర్శించి నివాళులు అర్పిస్తారు. తర్వాత ఉదయం 10:30 గంటలకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని, ఆయన జీవితం, బోధనలు మరియు శాశ్వత వారసత్వాన్ని స్మరించేందుకు రూపొందించిన స్మారక నాణెం మరియు తపాలా స్టాంపుల సమితిని విడుదల చేస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కోయంబత్తూరులో దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు ప్రారంభం పుట్టపర్తిలో కార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించే దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సును ఆయన అధికారికంగా ప్రారంభిస్తారు. ఈ వేదికపై ప్రధానమంత్రి పి ఎం కిసాన్ యోజన 21వ విడతను విడుదల చేస్తారు, దీని ద్వారా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు రు.18,000 కోట్లకు పైగా నిధులు పంపిణీ చేయబడతాయి. ఈ సందర్భంగా కూడా ప్రధానమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. సదస్సు లక్ష్యం సహజ వ్యవసాయం ప్రోత్సాహం 2025 నవంబర్ 19 నుండి 21 వరకు కొనసాగే ఈ సదస్సును తమిళనాడు సహజ వ్యవసాయ వాటాదారుల వేదిక నిర్వహిస్తోంది. సదస్సు ప్రధాన ఉద్దేశ్యం:స్థిరమైన, పర్యావరణానికి అనుకూలమైన, రసాయన రహిత వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం సహజ మరియు పునరుత్పాదక వ్యవసాయానికి ప్రాముఖ్యత ఇవ్వడం ?భారత వ్యవసాయ రంగానికి వాతావరణ-స్మార్ట్, ఆర్థికంగా లాభదాయకమైన నమూనాలను అందించడం అదనంగా, ఈ సదస్సు ద్వారా రైతుఉత్పత్తి సంస్థలు మరియు గ్రామీణ వ్యవస్థాపకులకు కొత్త మార్కెట్ లింకేజీలు సృష్టించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. సదస్సులో: సేంద్రీయ ఇన్‌పుట్‌లు వ్యవసాయ ప్రాసెసింగ్ పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్ స్వదేశీ సాంకేతికతలు వంటి రంగాల్లోని తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయి. తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 50,000 మందికి పైగా రైతులు, సహజ వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు, సేంద్రీయ ఇన్‌పుట్ సరఫరాదారులు మరియు వివిధ వాటాదారులు ఈ సదస్సులో పాల్గొననున్నారు

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మెరిసిన ప్రొద్దుటూరు విద్యార్థులు,జాతీయ స్థాయికి ఎంపిక



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నవంబర్ 14, 15, 16 తేదీల్లో కాకినాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ప్రొద్దుటూరు విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు . రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న మోక్షిత, యోగి విష్వనాథ్ రెడ్డి,ఈశ్వరి, సత్యభామ, త్రివేణి తమ తమ విభాగాల్లో అద్భుత ప్రతిభ చూపి పదకాలను సాధించారు. జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. అలాగే శర్విత రెడ్డి, సుధీప్ రాష్ట్రస్థాయిలో రెండో స్థానాన్ని సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. కోచ్ కమల్ అలాగే రాజేష్ ఆటగాళ్లను అభినందించారు. బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎస్పీడీసీఎల్ డిస్కమ్ అధ్యక్షులు మురళీ మోహన్ కూడా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు జి.ఎర్రగుడి లో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

**రైతులకు చెక్కులు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్**



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలం పరిధిలోనే జీ. ఎర్రగుడి గ్రామంలో బుధవారము అన్న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ కుమార్ హాజరై అన్నదాత సుఖీభవ చెక్కులను రూ 9 కోట్ల 42 లక్షలను 13,221 మంది రైతులకు అందివ్వడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని రైతులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1.00 గంటల నుండి ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

## దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరం గ్రామం లో చంద్రన్న సభ్యత్వ ప్రమాధ భీమా నగదు చెక్కు పంపిణి కార్యక్రమం



**దుత్తలూరు నవంబర్ 18( ప్రజా జ్యోతి ప్రతినిధి)డి. ప్రసాద్** దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పరిశీబోయిన.వెంకటేశ్వర్లు దంపతులు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి టీడీపీ సభ్యత్వం ఉండటం వలన 5 లక్షలు రూపాయలు ఆర్ధిక సహాయం చెక్కు టీడీపీ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఈ సహాయం రావడానికి సహాయ సహకారం అందించిన ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకులు లోకేష్ మండలం కన్వీనర్ ఉండేల. గురువారెడ్డి ఆ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు చేజర్ల. పెంచలరెడ్డి, బూత్ కన్వీనర్ సురే. వెంకటేశ్వర్లు, టెక్నికల్ కో ఆర్డినేటర్ వంటేరు. చంద్ర రెడ్డి,క్లస్టర్ కో కన్వీనర్ మారెళ్ల. మల్లికార్జున, మండల బి సి సెల్ ఉపాధ్యక్షులు డి. మాల్యాద్రి,(డి ఎం) పరిశీబోయిన. శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ ఈసా. రమణయ్య, సిహెచ్. లక్ష్మయ్య, జి. రామకృష్ణ, డి. కొండయ్య,గ్రామ టీ డి పి ఉపాధ్యక్షులు శాఖం. సుబ్బారావు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ధాన్యం విక్రయాల్లో రైతులకు వెసులుబాటు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**పోడూరు, నవంబర్ 18,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ధాన్యం విక్రయాల్లో రైతులకు ప్రభుత్వం అనేక విదాలుగా వెసులుబాటు కల్పించిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కవిటం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం వెంకట్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ శాతం 17పాయింట్లుగా నిర్ణయించడంతో పాటు ధాన్యం మద్దతు ధర కూడా పెంచిం దన్నారు. ఈకార్యక్రమానికి సొసైటీ అధ్యక్షుడు ఊడిగ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచ్ చుట్టిగుళ్ల పూర్ణిమ, ఎంపీడీవో బి.మం గాకుమారి, కార్యదర్శి కృష్ణవేణి, గ్రామటీడీపీ అధ్యక్షుడు గుబ్బల అప్పన్నస్వామి, సొసైటీమాజీ అద్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు గుత్తుల త్రిమూర్తులు, కడలి వెంకటేశ్వరరావు నాయకులు దొంగ గవరయ్య, మేడపాటి నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక శివాలయంలో ఘనంగా రుద్రాభిషేకాలు



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రాతః కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చనలు ఉదయం 7గం.లకు విశేషముగా గోపూజ గణపతి నవగ్రహ ఉపగ్రహ ఉప దేవత రుద్ర హోమములు సాయంత్రం 5గం.లకు స్వామీ అమ్మవార్ల ఆర్జిత కల్యాణ కార్యక్రమములు జరిగినాయి. ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. మరియు సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య గారు ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమములు ఘనంగా పూర్తి చేశారు.

# అడవి వదిలి...నగరం బాట పట్టిన మావోయిస్టులు










ఉలిక్కిపడ్డ విజయవాడ పట్టణం!
ఆపరేషన్ కగారుతో ఉక్కిరి,బిక్కిరి అవుతున్న మావోయిస్టు లు!
పట్టుబడిన 31 మంది మావోయిస్టులు హిడ్మా దలమేనా?
మావోయిస్టుల టార్గెట్ పోలీసులా -నాయకులా?
హెడ్మాదలం 200 మంది అయితే... మిగిలిన వారు ఎక్కడ?
మావోయిస్టులకు అడవిలో పోరాటం ప్రశ్నార్థకమైందా?







**విజయవాడ/జి.కొండూరు:( నవంబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు, జి. కొండూరు):** ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్రంలో మావోయిస్టులకు అడివిలో పోరాటం కష్టతరం కావడంతో... వారి ప్రాణాలను కాపాడుకోవడానికి వారి ఉద్యమాన్ని నగరంలో... పట్టణాలలో విస్తరింప చేసేటందుకు... అడవులను మావోయిస్టులు వదిలి.. ఏపీ రాష్ట్రంలోని పలు నగరాల్లోకి,పట్టణాల్లోకి పలుచోట్ల షెల్డర్లను ఏర్పాటు చేసుకున్నారని, పోలీసులు తెలియజేస్తున్నారు. దీనిలో భాగమే మావోయిస్టుల చీపు హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్రం వదిలి,అడవులను వదిలి, ఆంధ్రప్రదేశ్లోని అల్లూరు సీతారామరాజు జిల్లా రొంప చోడవరం అడివి ప్రాంతాలలోకి రావడం జరిగిందని, పోలీసులు తెలియజేస్తున్నారు.ఆపరేషన్ కగర్ లో భాగంగా పోలీసులు 18వ తేదీ మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి...ఎనిమిది గంటల సమయంలో రొంప చోడవరం అడవుల్లో తనిఖీ చేస్తుండగా... పోలీసులకు-మావోయిస్టులకు జరిగిన కాల్పులలో హెడ్మాతో పాటు,అతని భార్య మరొక నలుగురు మావోయిస్టులు పోలీసుల కాల్పులలో మరణించారు. హిడ్మా మరణంతో ముందు జాగ్రత్త చర్యగా ఏపీ పోలీసులు రాష్ట్రంలోని... పలు పట్టణాల్లో...నగరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ఈ తరుణంలో.... పెనమలూరు,కానూరు వద్ద ఒక కాలనీలో నాలుగు అంతస్తుల మేడలో.. కొందరు మావోయిస్టులు తల దాచుకున్నారని సమాచారం అందడంతో.. హుటా-హుటిన విజయవాడ స్థానిక పోలీసులు అలాగే ఆక్టో ఫ్లస్ పోలీసులు మరియు పలు శాఖ పోలీసులు సమిష్టిగా కలిసి, కానూరులో ఉన్న నాలుగు అంతస్తుల మేడలో షెల్టర్ ఏర్పరచుకొని ఉంటున్న మావోయిస్టుల మేడను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈ తరుణంలో పోలీసులు,మావోయిస్టులను పట్టుకునే విధానంలో... ముందస్తు జాగ్రత్త చర్యగా ఇరుగు-పొరుగు వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా, ముందస్తుగా ఆ ప్రాంతం వారిని వేరే ప్రాంతానికి తరలించి, వెంటనే పోలీసులు బిల్డింగ్ లో ఉంటున్న 28 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. ముందుగా ఈ మావోయిస్టులు గత నెలరోజుల క్రితమే కూలీలు అనే పేరుతో కానూరు కి వచ్చి షెల్డర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, పోలీసులు తెలియజేస్తున్నారు.అరెస్టు చేసిన వారిలో 28 మంది మావోయిస్టులు ఉండగా వారిలో 21 మంది మహిళలు ఉన్నట్లు, ఏడుగురు తప్పిరి తిరుపతి అలియాస్ దేవుది, ప్రధాన సెక్యూరిటీ మొత్తం 28 మంది కానూరులో పట్టుకున్నట్లు పోలీసుల అధికారి లడ్డ పత్రికా ముఖంగా తెలిపారు. అలాగే మరొక ముగ్గురిని కాకినాడ జిల్లాలో పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్త వినడంతో... విజయవాడ నగర పట్టణ ప్రజల ఉలిక్కిపడ్డారు. ఏపీ రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలు అంతంత మాత్రమే.. కేవలం ఏపీ ఏజెన్సీ ప్రాంతాలలో మాత్రమే, మావోయిస్టుల కదలికలు ఉంటాయి. ఇలాంటి తరుణంలో.... ఏపీ రాష్ట్రంలో పలు పట్టణాల్లో... పలుచోట్ల మావోయిస్టులు షెల్టర్ ను ఏర్పాటు చేసుకొని ఉంటున్నారని పోలీసులు చెప్పడంతో... ఏపీ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. పట్టుబడిన 31 మంది మావోయిస్టుల చీపు హెడ్మా దళమే అని పోలీసులు చెప్పడంతో... ప్రజలు మరింత ఆందోళనకు గురి అవుతున్నారు. హెడ్మాదలం సుమారు 200 మంది ఉంటుందని అధికారంగా పోలీసులు తెలియజేస్తున్నారు. ఈ తరుణంలో 170 మంది మావోయిస్టులు ఎక్కడ? వారు ఏ పట్టణాల్లో నగరాల్లో ఉన్నారు?ముందు...ముందు మావోయిస్టు వలన ఎలాంటి ఇబ్బందులు వస్తాయి?అనే సందేహంతో ఏపీ రాష్ట్ర ప్రజలు భయపడుతున్నారు. అసలు మావోయిస్టులు పట్టణాలు,నగరాల్లో తలదాచుకోవడానికి నాయకుల టార్గెట్ హ...? లేక పోలీసులు టార్గెట్ హ...? నాయకుల టార్గెట్ అయితే ఆ నాయకులు ఎవరు? ఇప్పటికే ఒక భారీ డంపును స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు తెలియజేస్తున్నారు. ఆ డంపులో ఏకే 47, పలు పిస్టల్స్, పలు ఆయుధాలకు సంబంధించిన సామాగ్రి పాటు, భారీగా నగదు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇంకా నాలుగు చోట్ల డంపులు ఉన్నట్లు వాటిని స్వాధీన పరుచుకోవడానికి, అలాగే మిగిలిన మావోయిస్టులను పట్టుకోవడానికి రాష్ట్ర పోలీసులు పలు పట్టణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ - కృష్ణా జిల్లాలతో పాటు కాకినాడ తదితర ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏది...ఏమైనా... మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే మావోయిస్టుల పార్టీలు ప్రధాన, కేంద్ర స్థాయి నాయకులు లొంగిపోయారు. అలాగే ఇప్పటివరకు మావోయిస్టులు ఎన్కౌంటర్లో మరణించారు. ఈ తరుణంలో మావోయిస్టుల అగ్రనేత చీఫ్ హెడ్మా ఎన్కౌంటర్లో హెడ్మాతో పాటు తన భార్య చనిపోవడంతో,మావోయిస్టుల పార్టీకి తీరని దెబ్బ!ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ చివరి దశకు చేరుకుంది. 2026 కల్లా మావోయిస్టుల పార్టీని, మావోయిస్టులను పూర్తిగా అంతం చేస్తామని, కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటన చేసి ఉన్నారు. మావోయిస్టుల పార్టీ రానున్న కాలంలో పూర్తిగా అంతమవుతుందా? లేక మరలా నూతనంగా పురుడు పోసుకుంటుందా? తెలియాలంటే రానున్న భవిష్యత్తు కాలమే చెప్పాలి.

# రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు చేయాలి






జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**పోదూరు, నవంబర్ 18,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఖరీఫ్ 2025-26 సీజన్ వరి కోతలు ప్రారంభం అయినందున ధాన్యము కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండల పరిషత్ కార్యాలయం నియోజకవర్గస్థాయిలో మంగళవారం ఆచంట, పోదూరు, పెనుగొండ, పెనుమంట్ర మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఖరీఫ్ 2025-26 సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై రెవిన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులుతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎంతమేర వరి కోతలు ప్రారంభమయ్యాయి, ఎన్ని మెట్రిక్ టన్నులు వచ్చింది, ఆర్ తీశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు సీజన్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. 48 గంటలలో రైతు ఖాతాల్లో నగదు జమ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రొక్యూర్మెంట్ సేకరణ ఏ విధంగా జరుగుతుంది ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు అడిగారు. నిర్దేశించిన తేమశాతం కన్నా ఎక్కువ ఉంటే ట్రక్ షీట్ వెనకాల వ్రాయాలి అన్నారు. గోనె సంచి 600 గ్రాములు మాత్రమే ఉండాలి, అలా కాకుండా కేజీ గా చూపడం వలన రైతు నష్ట పోతాడని అన్నారు. సంచికి వచ్చి 41 కేజీలు ధాన్యం తూకం కాకుండా 45 కేజీలు ధాన్యం తూక వేయాలని అన్నారు. మిల్లర్స్ నుండి తీసుకువచ్చిన గోనె సంచులు క్వాలిటీగా ఉండాలని, చిల్లులు పడిన సంచులు ఉంటే ఏ మిల్లు నుండి తెచ్చేరో ఆ మిల్లుకు తిరిగి అప్పగించి, వాటి స్థానంలో మంచి సంచులను తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఏ రైతు సేవా కేంద్రానికి ఎన్ని సంచులు అవసరమో ముందుగానే ఆలోచన చేసి 50 శాతం సంచులను స్టాక్ నిల్వ ఉంచాలని అన్నారు. ధాన్యం రవాణా చేసే వాహనములు సిద్ధము చేయాలని అన్నారు. మిల్లులు వద్ద హమాలీలు సిద్ధంగా ఉండి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యము దిగుమతి చేయాలని అన్నారు. ఆర్ ఎస్ కె వద్ద తేమ శాతం నిర్ధారించిన తర్వాత రైస్ మిల్లుల వద్ద తేమశాతం ఎక్కువ చూపిస్తున్నారని, రైతులు వద్ద నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ప్రతి ఆర్ ఎస్ కే వద్ద సిబ్బంది విధులు నిర్వహణలో ఎటువంటి సమయంలోనైనా రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. రైతులు అడిగే సలహాలకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఒక్క రైతు నుండి ఫిర్యాదులు రాకుండా ప్రతిష్టాత్మకంగా వ్యవహరించాలి అన్నారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దిగ్విజయంగా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ ఎండి ఇబ్రహీం, జిల్లా సహకార శాఖ అధికారి కె.మురళీకృష్ణ, డి ఎస్ ఓ ఎన్ సరోజ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, తహసిల్దార్ లు జి.కనకరాజు, జి.అనిత కుమారి, సయ్యద్ మౌలానా పాజిల్, రవికుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లయ్ డీటీలు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం రోడ్లు వేయండి ముఖ్యమంత్రి కోసం కాదు.

**కడప వేంపల్లి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్న అధికారులకు సత్య సాయినాథ్ శర్మ సూచన**



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రోడ్లు అభివృద్ధి, మరమ్మతులు చేయాల్సింది ప్రజల కోసం గాని ముఖ్యమంత్రి కోసం కాదని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు.కమలాపురంలో మంగళవారం సాయంత్రం ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని పెండ్లిమర్రి మండలానికి బుధవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని సంబంధిత అధికారులు హుటా హుటిన గుంతల మయమైన కడప వేంపల్లి రహదారికి తాత్కాలిక మరమత్తులు యుద్ధ ప్రాతిపదిక న చేస్తుండడం గమనిస్తుంటే అధికారులు ముఖ్యమంత్రి కోసం రోడ్లు వేస్తున్నారని ప్రజల కోసం కాదనే విషయం అర్థమవుతోందన్నారు. గత అనేక నెలలుగా గుంతల మయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కడప వేంపల్లి ప్రధాన రహదారి అభివృద్ధిని గాలికి వదిలేసిన అధికారులు ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో తూతూ మంత్రంగా పైపైన కంకర గ్రావెల్ తోలుతూ తారు వేస్తూ గుంతలు పూడ్చడం,ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు .ముఖ్యమంత్రి వెళ్లే దారిలో మాత్రమే రోడ్డుకు మరమ్మత్తులు చేస్తున్నారన్నారు .దాదాపు కడప నుంచి వేంపల్లి వరకు రోడ్డు గుంతల మయమై వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత సంవత్సరన్న రకాలంగా వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత ఒకటిన్నర సంవత్సరాలుగా సంబంధిత అధికారులు కనీస శ్రద్ధ కూడా పెట్టలేదన్నారు. ముఖ్యమంత్రి రాక కోసం చేస్తున్న తాత్కాలిక మరమ్మత్తులు ఎన్ని రోజులు తెలుస్తాయో అధికారులకే తెలియాలన్నారు .ఇప్పుడు కూడా కేవలం ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతంలో మాత్రమే కాకుండా కడప నుంచి వేంపల్లి వరకు రహదారిని పూర్తిగా మరమ్మతు చేసి అభివృద్ధి చేయాలన్నారు.అధికారులు కేవలం కంటి తడుపు చర్యగా మాత్రమే రోడ్ల అభివృద్ధి విషయంలో చర్యలు తీసుకోకుండా అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.

## రెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో వీధిలైట్ల ఏర్పాటు.



**రుద్రవరం నవంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మేజర్ పంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో సర్పంచ్ బైరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు వైసీపీ నాయకుడు బైరి బ్రహ్మం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం కాలనీలో కోతులు విద్యుత్తు తీగల పై నడిచి తీగలను కిందకు లాగడంతో దాదాపు 50 వీధిలైట్లు ఒకేసారి దెబ్బతిన్నాయన్నారు. గ్రామస్తులు ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో దెబ్బతిన్న పాత ఎల్ఈడి బల్బులను తొలగించి వాటి స్థానంలో కొత్త ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## మత్తు పదార్థాల జోలికి వెళ్ళకండి.

. విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై మొహమ్మద్ రఫీ.



**రుద్రవరం నవంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నషాముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆయన మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలైన డ్రగ్స్, గాంజా, మద్యం, స్మోకింగ్ లకు పోయి జీవితాలను నాశనం తీసుకోవద్దన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువులో మెరుగైన ఉత్తీర్ణతలను సాధిస్తూ సమాజంలో క్రమశిక్షణ కలిగి నడుచుకుంటే అటు తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, పలువురు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**




**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నవంబర్ 19వ తేదీన పెండ్లిమర్రి మండల పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా..ప్రజా వేదిక అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం రైతుల తో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.

**సీఎం షెడ్యూల్ వివరాలు...**

మ.1.15 గం లకు పెండ్లిమర్రి మండలం జెడ్పి హై స్కూల్ వెల్లటూరు, హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. మ.1.15 గం. నుండి మ.1.25 గం. మధ్య ప్రజా ప్రతినిధులు మ.1.25 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి మ.1.30 గం లకు మన గ్రోమోర్ సెంటర్, వెల్లటూరు, పెండ్లిమర్రి మండలం చేరుకుంటారు. మ.1.30 గం. నుండి మ.1.35 గం. లకు మన గ్రోమోర్ సెంటర్(ఎరువుల దుకాణం) సందర్శన మరియు రైతులతో ముఖాముఖి మ.1.40 గం. లకు రోడ్డు మర్గాన ప్రజా వేదిక చేరుకుని మ.1.40 గం. లకు నుండి సా. 4.00 గం.ల వరకు పెండ్లిమర్రి మండలంలో "అన్న దాత సుఖీభవ - కిసాన్" కార్యక్రమం లో పాల్గొంటారు. సా. 4.15 గం.లకు రోడ్డు మర్గాన ప్రజా వేదిక నుండి బయలుదేరి సా. 4.20 గం. చిన్న దాసరి పల్లి చేరుకుంటారు. సా. 4.20 గం. నుండి సా. 5.05 గం. ల వరకు చిన్నదాసరిపల్లి గ్రామం, పెండ్లిమర్రి మండలంలో వ్యవసాయ క్షేత్రాల పరిశీలన, రైతుల తో ముఖాముఖి. సా. 5.15 గం.లకు వెల్లటూరు గ్రామం, పెండ్లిమర్రి మండలంలో పార్టీ క్యాడర్ మీటింగ్ సమావేశం వేదికను చేరుకుంటారు. సా. 5.15 గం.ల నుండి సా. 6.15 వరకు వెల్లటూరు గ్రామం, పెండ్లిమర్రి మండలంలో క్యాడర్ మీటింగ్ సమావేశంలో పాల్గొంటారు. సా. 6.15 గంటలకు వెల్లటూరు గ్రామం, పెండ్లిమర్రి మండలం నుండి రోడ్డు మర్గాన బయలుదేరి సా.6.40కి కడప విమానాశ్రయం చేరుకుని సా. 6.50 గం.లకు కడప నుంచి బయలు దేరి గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకునీ.. రాత్రి 8.55 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురుకాకుండా పరిరక్షించాలి

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.



**పోదూరు, నవంబర్18 ,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామంలో రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేకు సంబంధించిన రైతులకు మూడు రోజులు ముందుగా సమాచారమును అందించాలన్నారు. రీ సర్వే జరుగుచున్న గ్రామాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా రీసర్వే సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆచంట వేమవరంలో ప్రభుత్వ భూములను పరిశీలించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలన్నారు. ఈ సందర్భంలో ఆర్డిఓ దాసిరాజు, డి ఐ ఓ శ్రీనివాస్, తహసిల్దార్ జి.కనకరాజు, మండల సర్వే అధికారి దుర్గాప్రసాద్, వీఆర్వో సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం






**ఆళ్లగడ్డ నవంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రతి సంవత్సరం నవంబర్..14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా గ్రంథాలయ అధ్యాపకులు డా గంగన్న ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా విద్యార్థులకు అవగాహన, పుస్తక పఠన గురించి, కళాశాల లైబ్రరీలో కావలసిన జనరల్ నాలెడ్జ్ కరెంట్ అఫైర్స్ పుస్తకాలు, పేపర్ ప్రతి రోజు చదవడం నేర్చుకోవాలి, కేవలం మన సబ్జెక్టులు కాకుండా, మన భవిష్యత్తు గురించి, ఇప్పుడు పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మనం ఖచ్చితంగా, మంచి పుస్తకాలు చదవాలి, ఇప్పుడు యువత అందరూ చరవాణికి అలవాటు పడి, గ్రంథాలయంలో మంచి పుస్తకాలు చదవడం లేదు. పుస్తకం అంటుంది తల దించుకుని నన్ను చూడు నిన్ను తల పైకెత్తి ప్రపంచాన్ని చూపిస్తాను అని, చెప్పారు. రేపు వ్యాస రచన క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. మరియు పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గాయత్రి, విజయలక్ష్మి, నాగ మస్తాన్, డా.జయచంద్రుడు, డా.వెంకట సుబ్బయ్య, కాశీ విశ్వనాథ్ వెంకటేష్ కుమార్, పాల్గొన్నారు.

# దళిత,గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలి

:సిపిఐ జిల్లా సమితి సభ్యులు మహేష్



**గుంతకల్లు నవంబర్ 18 (ప్రజా జ్యోత):**దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయి. దేశంలో మతోన్మాద పాలన సాగుతోం ది. అణిచివేత, అంటరానిత నం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయి. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నల లో భారత రాజ్యాంగ,లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నా రు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారు.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో-2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులుబీ షెడ్యూల్డ్ తెగల (ఎస్టి) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరం. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరం. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే. మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైంది. అణగారిన వర్గాల హక్కులు హరించబ డుతున్నాయి. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడు తున్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదక రంగా పరిణమించాయి. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమిం చాలి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షిం చుకునేందుకు, ప్రజాస్వామ్యా న్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా నడుంకట్టాలి. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయి. గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్య లో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయా రు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకను గుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు 'సామాజిక న్యాయం- సమాన త్వం- ఆత్మ గౌరవం' కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన మన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించం జరిగింది. ఈ ఆందోళనా కార్యక్రమాలలో యావన్మంది ప్రజానీకం పాల్గొని, జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నా ము ఈ కార్యక్రమంలో వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ఎఐటి యుసి మండల అధ్యక్ష కార్యదర్శు తలారి సురేష్ ఈశ్వరయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు ఏఐటీయూసీ నాయకులు మల్లయ్య సిపిఐ నాయకులు పుల్లయ్య మధు చిదంబరం ఆటో సూరి గురు మిల్ హమాలీ రమేష్ చిన్నకే శవులు నాగరాజు హనుమం తు ఏఐఎస్ఎఫ్ నాయకులు గిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిషేధం మనందరి బాధ్యత

బాల్య వివాహము వద్దు బాలికలకు చదువే ముద్దు
.... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు.

**అనంతపురం నవంబర్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు, సచివాలయ సిబ్బందికి, గ్రామ సర్పంచులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ దత్తత అవగాహన మహోత్సవాలు మరియు బాల్య వివాహాల నివారణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు హాజరైనారు. లైంగిక వేధింపులు,గుడ్ టచ్, బాడ్ టచ్ సంబంధించి మరియు వివిధ శాఖలకు సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లు కలిగి ఉన్న పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వం పేర్కొన్న వివాహ వయస్సు రాకనే పెళ్లి చేస్తే, అది చట్ట విరుద్ధమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. బాలల రక్షణ, బాలల హక్కులు మరియు భవిష్యత్తు తరాల భద్రత సమాజ అభివృద్ధికి దోద పడతాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో వార్డులో చైల్డ్ మ్యారేజ్ మానిటరింగ్ కమిటీల ఏర్పాటు, పెళ్లి సమాచారాన్ని అప్పుడప్పుడు పరిశీలించే పద్ధతులు పాఠశాలలు, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది రిపోర్ట్ చేయాలి. అలాగే పెళ్లి వయస్సు రోజులు పరిశీలించే వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇవన్నీ కలిపి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యం కావలెను. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంటే వెంటనే 1098, పోలీస్ లేదా స్థానిక అధికారులకు సమాచారం తెలుపవలెను. అనుచిత స్పర్శ, వేధింపులు అసభ్య ప్రవర్తన చేసే వ్యక్తుల గురించి తెలిపేలా పిల్లలలో తల్లిదండ్రులు ధైర్యాన్ని నింపాలి ప్రతి బాల బాలికలకు ఆరోగ్యం పోషణ టీకాలు, శిశు సంరక్షణ, చదువు, ఆటలు, సృజనాత్మకత, మంచి




వాతావరణం జీవన హక్కు, అభివృద్ధి హక్కు ప్రధాన హక్కులు కలిగి ఉన్నారు. అలాగే బాల్య వివాహము, బాల శ్రమ, ట్రాఫికింగ్, వేధింపుల నుంచి హింస నుంచి రక్షణ హక్కులు ఉన్నాయి. పిల్లలు చదువు, భవిష్యత్తు, అభిప్రాయము, తదితర హక్కులు గురించి పుస్తకాలలో మాత్రమే ఉండకుండా, పిల్లల జీవితాల్లో అమల్లో ఉండేలాగా మనమందరము కలిసికట్టుగా బాధ్యతలు తీసుకోవాలి. పిల్లల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే తల్లిదండ్రులు జాగ్రత్తగా, ఉపాధ్యాయులు నిబద్ధతగా, సమాజం అప్రమత్తంగా ఉండాలి. మన పిల్లలే మన గ్రామం, రాష్ట్రం, దేశం యొక్క రేపటి నాయకులుగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అన్నారు. నియోజవర్గంలో బాల్యవివాహాలు, పిల్లలపై దాడులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ గారు మండల సీఐ కౌలుట్లయ్య గారు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐసీడీస్,, రెవెన్యూ, పంచాయతి,విద్య శాఖ అధికారులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు గారు, నాయన బ్రాహ్మణి సంగం రాష్ట్ర డైరెక్టర్ అది నారాయణ గారు, సింగల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణ గారు, ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ గారు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలని కలిసిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇన్-చార్జ్



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డిని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలు, కొనసాగుతున్న కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళికలు తదితర విషయాలు సమావేశంలో చర్చకు వచ్చాయి. ఈ భేటీలో షర్మిల కీలక సూచనలు అందించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలపై గళం విప్పాలని, కాంగ్రెస్ పార్టీని మరింత బలపర్చే దిశగా కృషి చేయాలని ఇర్ఫాన్ బాషాకు సూచించారు.

## ఈ 21న హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు



**శిరివెళ్ల నవంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల జడ్పీహెచ్ హైస్కూల్ నందు ఈనెల 21వ తేదీన జూనియర్ బాయ్స్ ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలో నిర్వహిస్తున్నట్టు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ మహబూబ్ బాషా తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు పిడుగురాళ్లలో డిసెంబర్ 1,2 తేదీలలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ 39 వ సబ్ జూనియర్ బాలికలు, మరియు 47 వ జూనియర్ బాయ్స్ ఇంటర్ నిర్వహించే పోటీలలో పాల్గొంటారని జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ తెలిపారు. సెలక్షన్లో పాల్గొని క్రీడాకారులు 21 తేదీన ఆధార్ కార్డు ఉదయం 10 గంటలకు తీసుకొని రావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 9502386297,8985291148 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మారకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం.





**శిరివెళ్ల నవంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల ఎస్ జి టి ఆర్ ఎం కళాశాలలో మార్గద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే ప్రోగ్రామ్ను నిర్వహించారు. యువత మత్తులో మునిగి జీవితాలు కోల్పోవద్దని ఆళ్లగడ్డ ఎక్సైజ్ సీఐ వై.విజయ్ కుమార్ విద్యార్థులకు హెచ్చరించారు. మంగళవారం నాడు కళాశాలలో నషా యొక్క భారత అభియాన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఆధునిక యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు వాడకం నిషేధంగా ప్రతిజ్ఞ బోనాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం మొదట సాలెగూడు వంటిదని, తర్వాత అది ఇనుప సంఖ్యులుగా మారుతుందని యువత జాగ్రత్తగా నేర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జనార్ధనుడు, బాలకోటయ్య, కృష్ణమూర్తి, కాసిం సాహెబ్, అధ్యాపక ఇతర సిబ్బంది శివప్రసాద్, గురు రమేష్ తదితరులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నిషేధం గురించి ప్రతిజ్ఞ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించారు.

## దేవగుడి ప్రభుత్వ హై స్కూల్లో బాలల అవగాహన శిబిరం




**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** బాలల దినోత్సవం పురస్కరించుకొని ఎస్ బి ఐ మరియూ నేచర్ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన బచ్చన్ ఉత్సవ్ కార్యక్రమం లో భాగంగా దేవగుడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది మరియూ ఎస్బిఐ ఫౌండేషన్ వైద్యులు డా.కే ఆర్ ప్రభంజన్ బాలల హక్కుల ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల ఆరోగ్య సంరక్షణ, బాల్యవివాహాల నివారణ, బాల కార్మికత్వం ప్రమాదాలు, బాలల ప్రాథమిక హక్కులు, అలాగే చైల్డ్ ప్రొటెక్షన్ ఆక్ట్ గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ తరుపున కే బంగారు బాబు, డాక్టర్. కే ఆర్ ప్రభంజన్,ఫార్మసిస్ట్ ఎస్ మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్: ఎస్ గౌస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్, దీప్తి, వెహికల్ ఆపరేటర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దగ్గర నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే బీవీ




**ఎమ్మిగనూరు నవంబర్ 19(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాద ర్బార్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి 200కు పైగా అర్జీలు స్వీకరించారు. ముఖ్యంగా కొత్త పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు, భూ సమస్యలు, నీటి కొళాయి కనెక్షన్లు, వీధి లైట్స్, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ గ్రావెల్ తదితర సమస్యపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే సుమారు 4 గంటల పాటు ఓపికగా నిల్చొని ప్రజల నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. అర్జీలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రెయిన్ల శంకుస్థాపన మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే ముప్పిడి





**తాళ్లపూడి, నవంబర్ 18ప్రజా జ్యోతి** తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో ఆర్ డబ్ల్యు ఎస్ డిపార్ట్మెంట్ (పిఎంఏజీవై) నిధులు ద్వారా బల్లిపాడు ఎస్సీ ఏరియాలో నిర్మించే సిమెంట్ డ్రైన్ కు స్థానిక తెలుగుదేశం నాయకుల సమక్షంలో శంకుస్థాపన చేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ ఏరియాలో ఎస్సీ జనాభా గల గ్రామాలలో మొదటి విడతగా 20 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు బల్లిపాడు గ్రామం నుండి ప్రారంభించడం జరిగిందని అన్నారు. 2014 -19 సంవత్సరాలలో టిడిపి హయంలో ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లు వేసామని ప్రస్తుతం గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం కారణంగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. అదే విధంగా పేదవారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యం అందిస్తున్నామని, ఇటీవల ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం పొందిన బల్లిపాడు, తిరుగుడుమెట్ట, మలకపల్లి గ్రామాలకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాలరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ. ఎస్ కె సూర్జహాన్ టిడిపి మండల అధ్యక్షులు సిద్దా దుర్గాప్రసాద్,టిడిపి నాయకులు కాకర్ల శ్రీనివాస్, నామన పరమేశ్వరరావు,కైగాల శ్రీనివాస్, మద్దుకూరి శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిరాల జగదీష్, ఉప్పులూరి రమేష్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షు తిగిరిపల్లి గోపి, మాజీ సర్పంచ్ కొడమంచిలి పాపారత్నం, అన్నమరెడ్డి సత్తిబాబు,కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ, కొర్లపాటిలక్ష్మణరావు(దత్తుడు) కొప్పాక జవహర్ ,అంబటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## 20న దివ్యాంగులైన విద్యార్థులకు సహాయ పరికరాల స్క్రీనింగ్ శిబిరం



**నవంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** భారత ప్రభుత్వ కృత్రిమఅవయవాలు తయారీ సంస్థ(అలికో) వారి సహకారంతో సమగ్ర శిక్ష, సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ, గురువారం ఉదయం 9 గంటలకు పులివెందుల పట్టణం పాత బస్టాండ్ దగ్గర ఉన్న సత్రం బడి నందు పులివెందుల నియోజకవర్గంలోని వివిధ మండలాల పరిధిలోని విద్యార్థులకు సహాయ పరికరాల స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేసినట్లు వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయసు ఉన్న చూపు, మాట, వినికిడిలోపం, శారీరక, మానసిక వైకల్యం గల దివ్యాంగులైన విద్యార్థులకు ఈ మెడికల్ క్యాంపులో అలికో డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వికలాంగులకు ట్రైసైకిల్లు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్లు, చంకకర్రలు, చేతికర్రలు, రోలేటర్లు, వాకర్లు, బధిరులకు చెవిటిమిషన్లు, అందులచేతికర్రలు, మానసిక వికలాంగులకు ఎం ఆర్ . కిట్స్ మొదలగు సహాయ ఉపకరణాలు అందించేందుకు వైద్యబృందంచే వికలాంగులకు స్క్రీనింగ్ నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. అనంతరం అర్హులైన వికలాంగులకు మరొక రోజు క్యాంపు నిర్వహించి సహాయ పరికరాలు పంపిణీ చేస్తారు. ఈ మెడికల్ క్యాంపులో సహాయపరికరాలు అవసరమైనవారు తమ సదరం మెడికల్ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డులు, యు డి ఐ డి కార్డు, జిరాక్స్ కాపీలతో, రెండు వైకల్య ఫోటోలతో గురువారం సత్రం బడిలో హాజరు కావలెనని, మరిన్ని వివరాలకు 9247339815 నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

## త్రాగునీరు రాక అవస్థలు పడుతున్న తాడిపూడ గ్రామ ప్రజలు



**తాళ్లపూడి, నవంబర్ 18 , ప్రజాజ్యోతి** మండలంలోని ప్రతి గ్రామానికి మంచినీరు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం 2018వ సంవత్సరంలో సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా ప్రక్కిలంక గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మించి ఆ ట్యాంక్ ద్వారా మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అయితే మండల పరిధిలోని తాడిపూడి గ్రామంలో సుమారు నాలుగు రోజుల నుండి త్రాగునీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గోదావరి నదికి వెళ్లి నీరు తెచ్చుకుందాం అనుకుంటే ఇసుక తెన్నెలు ఏర్పడడం వలన సుదూరం ఇసుకలో నడవవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. మరికొందరు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి మంచినీటిని తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని గతంలో కూడా రెండేసి రోజులు మంచినీరు రాని పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటికి ఆటంకం కలగకుండా త్రాగునీరు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# హాస్టల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి.



ఎస్సీ సంక్షేమ మరియు సాధికారిక జిల్లా అధికారి బి. రాధిక



**ప్రజా జ్యోతి తుగ్గలి** కర్నూలు జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణ సాధించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికారిక అధికారి బి.రాధిక తెలిపారు. మండలంలోని జొన్నగిరి, పెండేకల్, గ్రామాలలోనే ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను మంగళవారం రాత్రి ఆమె తనిఖీ చేశారు .ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు ,భోజన వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ఆవరణంలో పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు బెడ్ షీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని మౌలికోసతులను సమకూర్చిందన్నారు. అందువల్ల విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి 10 వ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణ సాధించాలని తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు కూడా విద్యార్థులను తమ సొంత పిల్లల్లాగా చూసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం ఆమె పత్రిక విలేకరులతో మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు చక్కగా భోజనంతో పాటు, విద్య కూడా అందుతుందని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రమేష్, సుంకన్న లు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రమేష్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన విద్యార్థులకు పరామర్శ ఆర్థిక సాయం అందించిన కైగాల శ్రీనివాస్ ,కాకర్ల శ్రీనివాస్



**తాళ్లపూడి, నవంబర్ 18 , ప్రజాజ్యోతి** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విద్యార్థులను బల్లిపాడు గ్రామంలో వారి నివాసాలకు వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విద్యార్థులకు తమ వంతు సాయం అందించాలని ఉద్దేశంతో తెలుగుదేశం నాయకులు కాకర్ల శ్రీనివాస్ ,మరియు కైగాల శ్రీనివాస్ ఒక్కో విద్యార్థికి పది వేల రూపాయలు చొప్పున ముగ్గురి బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గాయపడిన విద్యార్థులకు ఇప్పటివరకు ప్రభుత్వమే వైద్యం అందించిందని పూర్తిగా కోలుకునే వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. అంతేకాకుండా ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## మండల వ్యవసాయ అధికారి సరిత ఆధ్వర్యంలో టి సోమల గూడూర్ మరియు పోనకల దీన్నే గ్రామాలలో పొలం పిలుస్తోంది మరియు భూమాత సంరక్షణ కార్యక్రమం లను నిర్వహించడం జరిగింది




. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీ సీజన్లో వేసిన వేరుశనగ పంటకు పూత దశలో ఎకరానికి 200 కేజీల చొప్పున జిప్సం ను వేయాలి అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఈమామెక్టీన్ బెంజోమెట్ మందును 0.3 లీటర్ నీటికి కలుపుకొని మొక్క సుడుల్లో 3 నుండి 4 చుక్కల మందు ద్రావణం పడేటట్లుగా వేసుకొని పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చును అలాగే మిరపలో రసం పీల్చే పురుగుల నివారణకు జిగురు అట్టలు ఎకరాకు 10 పసుపు రంగు మరియు 10 నీలం రంగు అట్టలు పొలంలో అక్కడక్కడ అమర్చుకోవాలి మరియు మిరప లో వచ్చే ముఖ్య తెగులు అయినటువంటి వేరుకుళ్ళు మరియు ఎండుకుళ్ళు తెగుళ్ల నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ 1 లీటర్ నీటిలో మరియు 0.5 గ్రాముల ప్లాంటమైసిన్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథకం కింద నందవరం మండలం కు 12939 మంది రైతులకు గాను 8.61 కోట్ల డబ్బులను మంజూరు చేయడం జరిగింది ఈ డబ్బులను నవంబర్ 19వ తేదీన రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందిని తెలిపారు. ద్వారా ప్రత్తి ఎకరానికి 10క్వింటాలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంది కావున రైతులు తేమ శాతం తక్కువ గా ఉండేలా చూసుకోవాలని స్థానిక గ్రామల లో రైతు సేవా కేంద్ర ల ద్వారా అప్ నందు మిల్లులను స్లాట్ బుకింగ్ చేసుకొని అమ్ముకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ హైవే ని పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** ఎన్ హెచ్ హైవేలో జరుగుతున్నటువంటి యాక్సిడెంట్ ల నియంత్రణ గురించి సంబంధిత అధికారులతో కలిసి ఆళ్లగడ్డ ఎన్ హెచ్ హైవే ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించడం జరిగింది. ఆళ్లగడ్డలో యాక్సిడెంట్ నియంత్రణలకు సంబంధించి సి ఐ మరియు డి.ఎస్.పి , కలెక్టర్ లతో మాట్లాడం జరిగిందని ఆళ్లగడ్డ టిడ్కో గృహాల వద్ద కొద్దిరోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి వ్యక్తి మృతి చెందడం జరిగిందని, టిడ్కో గృహాల వద్ద ఒకే రూటు ఉండటం వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయని దీనికి సంబంధించి త్వరలోనే సర్వీస్ రోడ్డు వేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ ఎంట్రన్స్ దగ్గర అండర్ బ్రిడ్జ్ మరియు భూమా ఘాట్ దగ్గర అండర్ బ్రిడ్జ్ కి ఎన్ హెచ్ హైవే వాళ్ళకి ప్రపోజల్ పెట్టడం జరిగిందని త్వరలోనే వీటన్నిటిని పూర్తి చేసి యాక్సిడెంట్ నియంత్రణకు కృషి చేయాలని ఎన్ హెచ్ హైవేలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.

## వీరన్నపల్లి వద్ద పుల్లేటి వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, నవంబర్ 18 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)** - పెద్దవడుగూరు మండలంలోని వీరన్నపల్లి గ్రామం వద్ద పుల్లేటి వంతెన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. మంగళవారం చిట్టూరు నుండి పామిడి వరకు కి.మీ 6/3 నుండి 6/51 కిలోమీటరు వరకు స్థానిక వంక మీదుగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పీఎంజిఎస్వై ఫేజ్-3 కింద 16.75 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పని పురోగతిని మరియు ఖర్చు వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడగా వారు కూడా వంతెన నిర్మాణం పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, తహసీల్దార్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

**పత్తి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ :**

- పెద్దవడుగూరు మండలంలోని కొండూరు సమీపంలో జిల్లా కలెక్టర్ పత్తి పంటను పరిశీలించారు. ఇక్కడి రైతులు పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు తీసుకురాగా, వాటిని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా ఆయన పలు పంటలను పరిశీలించి దిగుబడులు ధరలపై ఆరా తీశారు.

# పుట్టపర్తిలో దివ్యదినం శ్రీ సత్యసాయి రథోత్సవంతో

# శతజయంతి మహోత్సవాలకు అపూర్వ వైభవం





**అనంతపురం 18 నవంబర్(ప్రజాజ్యోతి ప్రతినిధి)** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో అద్భుత ఘట్టం పుట్టపర్తి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాల సందర్భంగా మొట్టమొదటి "శ్రీ సత్యసాయి రథోత్సవం" ఈ రోజు పుట్టపర్తిలో అపూర్వ ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి గౌరవ భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు గారు విచ్చేసి దివ్యానుభూతిని పంచుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అనగని సత్యప్రసాద్, శ్రీ సత్యకుమార్ యాదవ్, శ్రీమతి ఎస్. సవిత, ఎమ్మెల్యేలైన శ్రీమతి పల్లె సింధూరారెడ్డి (పుట్టపర్తి), శ్రీమతి పరిటాల సునీత (రాప్తాడు) తదితరులు విశేషంగా పాల్గొన్నారు. విశిష్ట అతిధులకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్.జె. రత్నాకర్ గారు సాదర స్వాగతం పలికారు.

**1,100 దంపతుల భక్తిశ్రద్ధతో శ్రీ సాయి సత్యనారాయణ వ్రతం**

ఈ రోజు సాయి కుల్వంత్ హాల్‌లో 1,100 దంపతులు అత్యంత భక్తిసమేతంగా శ్రీ సాయి సత్యనారాయణ వ్రతం ఆచరించారు. వేదఘోషల మధ్య సాగిన ఈ పవిత్ర వ్రతం ప్రశాంతి నిలయం పరిసరాలను ఆధ్యాత్మిక ప్రభతో నింపింది. ప్రథమ రజత శ్రీ సత్యసాయి రథానికి శుభారంభ పూజ కొత్తగా నిర్మించిన రజత శ్రీ సత్యసాయి రథం కు ప్రత్యేక పూజ నిర్వహించబడింది. ఈ పూజను శ్రీ ఆర్.జె. రత్నాకర్ గారు, శ్రీమతి హిమవాహిని రత్నాకర్ గారు దంపతులు సమర్పణభావంతో నిర్వహించారు. రథోత్సవం ఆరంభానికి దివ్యాశీస్సులు అందించిన ఈ క్షణం శతజయంతి ఉత్సవాలకు చరిత్రలో నిలిచే మహిమాన్విత ఘట్టంగా నిలిచింది. భారతదేశం సహా విదేశాల నుండి వచ్చిన వేలాది భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాలకు సాక్ష్యులై, పుట్టపర్తి అంతా భక్తి, ఆనందం, పులకరింతలతో నిండిపోయింది. సురాంజలి' శ్రీ అబ్బీ వి శ్రీమతి అంతరా నంది గారి గానసేవ సాయి కుల్వంత్ హాల్, ప్రసాంతినిలయం ఎ 18 నవంబర్ 2025 వేదపారాయణం అనంతరం ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ అబ్బీ వి మరియు శ్రీమతి అంతరా నంది సమర్పించిన ""సురాంజలి"" కార్యక్రమం భక్తిలోకాన్ని మంత్రముగ్ధులను చేసింది. వారి గానసేవ 'సత్యం శివం సుందరం' తో ప్రారంభమై, 'ఎక రాధా ఎక మీరా', అన్నమాచార్య కీర్తన 'బ్రహ్మమొక్కటే', పాండురంగ భజనల వరకు భక్తిసౌరభాన్ని పరివ్యాప్తం చేసింది. భావ, భక్తి సమన్వయంగా మిళితమైన ఈ సంగీతార్చన భగవాన్‌పై లోతైన స్మరణను కలిగించింది

# శాస్త్రీయ తేనెటీగల పెంపక శిక్షణా శిబిరం బనవాసి కేవీకేలో ఘనంగా ఆరంభం






**ఏమ్మిగనూరు నవంబర్ 18(ప్రజా జ్యోతి ):** బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం, నూనెగింజల మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాస్త్రీయ తేనెటీగల పెంపక శిక్షణ కార్యక్రమం నేడు విజయవంతంగా ప్రారంభమైంది. వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణలో 30 మంది ఎంపికైన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు మరియు రైతులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతు తేనెటీగల ఆధారిత పరాగసంపర్కం ద్వారా నూనెగింజల పంటల దిగుబడి గణనీయంగా పెరగడమే కాకుండా, తేనె ఉత్పత్తి రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. తేనెటీగల సంరక్షణ పర్యావరణ సమతుల్యతకు కూడా ఎంత కీలకమో వివరించారు. శిక్షణలో తేనెటీగల జీవచక్రం, గూడుల నిర్వహణ, రాణి తేనెటీగ పెంపకం, వ్యాధిపురుగుల నియంత్రణ మరియు తేనె సేకరణలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై పాల్గొనేవారికి సమగ్ర మార్గదర్శకత్వం అందిస్తున్నారు. వి. రమేశ్ మరియు కేవీకే శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొని ప్రాక్టికల్ డెమోలను అందించడంతో రైతులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతోందిని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తేనెటీగల పెంపకం, పరాగసంపర్క ప్రాధాన్యం, తేనె ఉత్పత్తి మరియు మార్కెటింగ్ అవకాశాలపై విస్తృత అవగాహన పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి మరియు కె.వికే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# నందిగామ అనాసాగరం ఫ్లైఓవర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నుజ్జు...నుజ్జు అయినా కావేరి ట్రావెల్స్ బస్సు..!**



**నందిగామ:( నవంబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు,జి.కొండూరు):** ఎన్.టి.ఆర్. జిల్లా నందిగామ టౌన్ అనసాగారం ఫ్లై ఓవర్ పైన హైదరాబాదు నుండి శ్రీకాకుళం వెళుతున్న కావేరి ట్రావెల్స్ బస్సు నిన్న అనగా ది.17.11.2025 తేదిన రాత్రి సమయంలో షుగర్ లోడ్ తో వెళుతున్న లారీని ఓవర్ టెక్ చేసే క్రమంలో ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 23 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీస్ వారు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని నందిగామ ప్రభుత్వ హాస్పిటల్ నందు చేర్చడం జరిగింది. ఈ ప్రమాదంలో మొత్తం 8 మంది గాయపడినారు. వీరిలో 5 మంది చిన్న చిన్న గాయాలతో చికిత్స తీసుకున్న అనంతరం వెళ్ళిపోయినారు. మిగిలిన ముగ్గురిలో ఇద్దరికీ హెయిర్ లైన్ ఫ్యాక్చర్స్ అయినాయి మరొక మహిళకు కాలు విరిగినది వీరిని తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా నేషనల్ హైవే అధారిటి వారి సహాయంతో క్రేన్ తీసుకువచ్చి వాహనాలను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది. ఆ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ బస్సులలో వారి గమ్యస్థానాలకు పంపడం జరిగింది. ఆర్.టి.ఓ. అధికారులతో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడం జరుగుతుంది. రోడ్డు ప్రమాదంపై లోతైన దర్యాప్తు చేయడం జరుగుతుంది. ప్రమాదం జగిరిన వెంటనే బస్సు డ్రైవర్ పారిపోయినాడు, కావేరి ట్రావెల్స్ యాజమాన్యం వారికి సమాచారం అందించడం జరిగింది. దర్యాప్తు అనంతరం బాధ్యులపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

## దళారీ వ్యవస్థ నిర్మూలనే కూటమి లక్ష్యం

- రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సులభతరం
- రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించే దిశగా చర్యలు
- మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** వ్యవసాయ రంగంలో దళారీ వ్యవస్థ నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ అన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలో రైతు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించి పంట విషయంలో రైతులు దళారీలను నమ్మి మోసం పోతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రం కేంద్రాల ద్వారా రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి ,దళారీ ల ప్రమేయం లేకుండా ధాన్యాన్ని అమ్ముకునేందుకు కూటమి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సులభతరం చేసిందన్నారు. నియోజకవర్గంలో రైతుల శ్రేయస్సు కొరకు ఎమ్మెల్యే కూన రవికుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతీ ఒక్క రైతు ధ్యానం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జిల్లా టి. ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు,పి. ఎ.సి.ఎస్ సి.ఈ.ఓ వై పాపినాయుడు , ఏ.ఓ శ్రీనివాస రావు , సివిల్ సప్లై డి.టి , ,స్థానిక సర్పంచ్ గంగాధర్ ,కింతలి ఎంపీటీసీ ,పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కూటమి నాయకులు పాల్గొన్నారు.




## గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఎమ్మిగనూరు నవంబర్18(ప్రజా జ్యోతి):** మండలపరిధిలోని గుడికల్ గ్రామంలో వున్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ టిడిపి అధ్యక్షులు బోయ దస్తగిరి ఆధ్వర్యంలో కుర్ణి కళ్యాణ మండపం నందు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో వున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, పింఛన్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో భూతూ ఇంచార్జలు బి రాఘవేంద్ర,, బి రామాంజనేయులు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.సుధాకర్, ఎం. దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజనాలు పామిడి లో...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** పామిడి లో కిచ్చడి -పచ్చడి పండుగ భావసారా క్షత్రియ సమాజ్ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ శివారుల్లోని క్షేత్రపాల కొండ (సింగరప్ప కొండ )కార్తీకమాసం త్రయోదశి సందర్భంగా మంగళవారం శివుడు, చెన్నకేశవ స్వాములకు పూజలు చేశారు. కార్తీక దీపాలు వెలిగించి పూజించారు. అనంతరం భజన మండలి వారు భజనలు చేశారు. వందలాది మందికి వనభోజనం చేశారు.

## ఉల్లి పంటను పరిశీలించిన కేంద్ర బృందం



**గోనెగండ్ల నవంబర్ 18(ప్రజా జ్యోతి ):** మండలం కేంద్రంలో గాజులదిన్నె, కైరవడి గోనెగండ్ల గ్రామంల లో ఉల్లి పంటల సాగు, ఉత్పత్తి, విస్తీర్ణ అంశాలను పరిశీలించిన కేంద్ర బృందం సభ్యులు డిప్యూటీ కమిషనర్ బ్రహ్మ, మనోజ్,షేర్ రాజీవ్ పాల్గొని మండల కేంద్రంలోని రామచంద్ర రైతు ఉల్లి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ఉల్లి విత్తనాలు మరియు పిచికారి మందులు తగిన మోతాదులో వేసుకుంటే పంటలు దిగుబడి అలాగే గిట్టుబాటు ధర కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు కర్నూల్ వరలక్ష్మి, మహమ్మద్ ఖాద్రి, ఏవో, హార్టికల్చర్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న టిడిపి నాయకులు

**అంకేం సురేష్,పజ్జురు బుల్లి..!**



**జి. కొండూరు:( నవంబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు, జి. కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్, పజ్జూరు వెంకటేశ్వరరావు( బుల్లి), మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత అందించారు. వివరాలు ప్రకారం.....మైలవరం నియోజకవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన గణపవరపు పుల్లయ్య అనారోగ్యం తో మరణించగా బాధిత కుటుంబానికి మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు వెంకటేశ్వరావు (బుల్లి), 5 వేల రూపాయలు మైలవరం నియోజకవర్గం తెలుగు రైతు ప్రధానకార్యదర్శి అంకెం సురేష్ , మొత్తం 10,000 రూపాయలు ఆర్థిక చేయూత అందచేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల విశ్వకుమార్ , బుస్సు కోటేశ్వరరావు, బెజవాడ గణపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ లో జాతీయ యువజనోత్సవాలు2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రామాపురం నవంబర్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ యువజనోత్సవాలు2025 కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని యువతకు సందేశం అందించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన శాతం కలిగిన దేశమని, యువతే 'వికసిత భారత్ 2047' దిశగా దేశాన్ని నడిపించే శక్తి అని పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ జాతీయ యువజనోత్సవాలు యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించే వేదికగా నిలుస్తున్నాయని తెలిపారు.యువత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగంలో ఆధునికీకరణ, క్రీడా రంగంలో అంతర్జాతీయ ప్రమాణాల సదుపాయాల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి పలు వినూత్న చర్యలు చేపట్టిందని చెప్పారు. స్టార్ట్-అప్స్, ఇన్నోవేషన్, క్రీడలు, వ్యవసాయ రంగంప్రతి రంగంలోనూ ఆంధ్రప్రదేశ్ యువత దేశానికి మార్గదర్శకులుగా ఎదుగుతున్నారని మంత్రివర్యులు గర్వంగా పేర్కొన్నారు."యువతే దేశ భవిష్యత్తు. మీ ఆలోచనలు, మీ కలలు, మీ కృషిభారత భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి కలిగివున్నాయి" అని మంత్రి వర్యులు అన్నారు.యువత బలంగా ఉంటే దేశం బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు.చివరిగా జాతీయ యువజ నోత్సవాల్లో పాల్గొన్న అన్నమయ్య జిల్లా యువతీ యువకులకు మంత్రివర్యులు తన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎన్. సి. సి. యువతను దేశభక్తి వైపు నడిపిస్తుంది



**బద్వేల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** ఎన్. సి. సి. యువతను దేశభక్తి వైపు నడిపిస్తోందని తిరుపతి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ పదకొండవ బెటాలియన్ గ్రూప్ కెప్టెన్, కమాండింగ్ ఆఫీసర్ ఆర్.జే. అత్రే అన్నారు. నేడు ఆయన యన్. సి. సి. లో భాగం గా బద్వేల్,శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ (అటానమస్) కళాశాలను సందర్శించారు. ఎన్. సి. సి. లో శిక్షణను పొందే అవకాశం దొరకడం చాలా కష్టమని ఈ కళాశాల విద్యార్థులు ఈ విషయం లో ఉస్తాహం గా ఉండడం తనకు చాలా సంతోషం గా ఉందని ఆయన అన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఎన్. సి. సి. శిక్షణను విద్యార్థులకు అందిస్తూ వారిని గొప్ప పౌరులుగా తీర్చిదిద్దుతున్నందుకు కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఆయన కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ క్యాడిట్స్ ను పలకరించి ఎన్. సి. సి. వల్ల వారికి కలిగే ఉపయోగాలను వివరించారు. అలాగే శ్రీ రాచపుడి నాగభూషణం ప్రైవేట్ ఐటీఐ కళాశాలను సందర్శించి ఐటీఐ విద్యార్థులకు ఆర్మీ ప్రాముఖ్యతను, అందులో చేరడం వల్ల ఎటువంటి ఉపయోగాలు ఉన్నాయో వివరించారు.ఐటీఐ విద్యార్థులకు ఆర్మీ లో సదవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో తిరుపతి ఎన్. సి. సి. ఎయిర్ ఫోర్స్ పదకొండవ బెటాలియన్ జూనియర్ వారెంట్ ఆఫీసర్, ట్రైనింగ్ ఇన్చార్జి వై.సంతోష్, కళాశాల పరిపాలన అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ , కళాశాల ఎన్. సి. సి. లెఫ్టినెంట్ టి. బాల ఓబులేసు, తదితరులు పాల్గొనారు.

# విద్యాసంస్థల పరిసరాల్లో మత్తుపదార్థాల విక్రయంపై కఠిన దృష్టి

స్పెషల్ డ్రైవ్‌లో 80 కేసులు 5 నెలల్లో 1558 కేసులు నమోదు చేసిన బాపట్ల పోలీసులు




**బాపట్ల నవంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యార్థుల భద్రత, ఆరోగ్యకర వాతావరణం కోసం బాపట్ల జిల్లా పోలీసులు విద్యాసంస్థల సమీపంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీసు బృందాలు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా 100 మీటర్ల పరిధిలోని దుకాణాలు, బడ్డీకొట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యాసంస్థల పక్కన గంజాయి, సిగరెట్, గుట్కా వంటి వ్యసన పదార్థాల విక్రయం పూర్తిగా నిషేధం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి రాయితీ ఉండదు అని స్పష్టం చేశారు. తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన 80 మంది వ్యాపారులపై సిఓటిపిఏ చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. గత అయిదు నెలల్లోనే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన 1558 మందిపై కేసులు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. అక్రమంగా గంజాయి నిల్వలు, రవాణా, విక్రయం చేస్తే ఎన్డి పిఎస్ చట్టం వర్తిస్తుందని, కఠినమైన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. మత్తుపదార్థాల వల్ల యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని, సమాజం మొత్తం విజిలెంట్‌గా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. నిషేధిత డ్రగ్స్, పొగాకు ఉత్పత్తుల సమాచారం వెంటనే 1972 లేదా 112 నంబర్‌కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యాసంస్థల సమీపంలో వ్యసన పదార్థాల విక్రయానికి పునరావృతంగా పాల్పడుతున్న దుకాణాలను మున్సిపల్/ పంచాయతీ శాఖల సమన్వయంతో తొలగిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన చమర్తి జగన్మోహన్ రాజు




**సుండుపల్లి నవంబర్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం గుట్టకాడ బలిజపల్లి గ్రామంలో నెలలుగా కొనసాగుతున్న త్రాగునీటి దాహార్తి సమస్యను రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పరిష్కరించారు.గ్రామంలోని తాగునీటి మోటారు కాలిపోవడం, పైపులు దెబ్బ తినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా వారు ఈ సమస్యను జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అధికారులు చొరవ తీసుకుని కొత్త మోటారు, పంపు, పైపులు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజల తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైంది.గ్రామస్తులు చమర్తి జగన్ మోహన్ రాజుకు, సుండుపల్లి టిడిపి నాయకులకు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ శివరాం నాయుడు, డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ సురేష్ నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్స్ ను టెట్ నుండి మినహాయించండి



**బద్వేల్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** రెండు మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారందరికీ టెట్ తప్పనిసరి అన్న నిబంధనను రద్దు చేయాలని కోరుతూ బద్వేలు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కె.రితీష్ కుమార్ రెడ్డి లను ఎస్టియు నాయకులు కలిసి మెమోరాండం సమర్పించడం జరిగినది.టెట్ అనేది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు గుదిబండలా మారిందని వారు తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 2009 తర్వాత ఉపాధ్యాయులుగా నియామకాలు పొందిన వారికి టెట్ అవసరం లేదన్నారు.కానీ సుప్రీంకోర్టు ఆదేశాలపై రివ్యూ పిటిషన్ గాని లేదా చట్టసవరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సీనియర్ ఉపాద్యాయులు డీఎస్సీ ద్వారా ఎంట్రెన్స్ పాసై, కలెక్టర్ల అధ్యక్షతన ఇతర సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో నియమింపబడిన ఉపాధ్యాయులందరినీ టెట్ రాయమనడం ఎంతవరకు సమంజసమని వారు పేర్కొన్నారు. 40,50 సంవత్సరాల వయస్సు నిండిన ఉపాధ్యాయులను వారు బోధించే సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టుల సిలబస్ తో కూడిన టెట్ పరీక్ష రాయమనడం సమంజసం కాదన్నారు.ఏఐఎస్టిఎఫ్,ఏఐఎఫ్ఇటివో లాంటి జాతీయస్థాయి ఉపాధ్యాయసంఘాలు ఇన్ సర్వీస్ టీచర్స్ తరపున సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేసేలా కృషి చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే మరియు టిడిపి ఇన్చార్జి మాట్లాడుతూ న్యాయ సమ్మతమైన ఉపాధ్యాయుల ఆవేదనను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయులు అందరిని టెట్ నుండి మినహాయించేలా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడంతోపాటు, అవసరమైతే చట్ట సవరణ చేసేలా తమ వంతు కృషి చేస్తామన్నారు.ఇప్పుడు జరుగుతున్న మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తలకు మించిన భారంలా తయారైందని , వాటిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సమీక్షించి, సబ్జెక్టు బోధించే నిపుణులతో ప్రశ్నా పత్రాలు తయారు చేయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు పి.వి.కృష్ణారెడ్డి ఎన్.వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకులు చింతం రెడ్డి రామచంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ ఎం సుబ్బరాయుడు,కోకన్వీనర్ రెడ్డివరప్రసాద్ మరియు బద్వేలు, గోపవరం,బి.మఠం,అట్లూరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ




**గాలివీడు నవంబర్ 18 ప్రజా జ్యోతి** గాలివీడు మండలంలోని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ యూనిట్ అధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ పరిశీలించడం అయినది. ల్యాబ్ స్థితిగతులు యాక్టివ్ అండ్ ప్యాసివ్ సర్వ లైన్స్ మలేరియా రక్త పూతలు నమూనాలను ల్యాబ్ టెక్నీషియన్ డైరీ ని తనిఖీ చేయడం జరిగినది. తదనంతరం ప్రభుత్వ హాస్టల్ నందు విజిట్ చేసి అక్కడ ఇచ్చే మూడుపుట్ల మెనూ పరిశీలించడం జరిగినది. అక్కడ అటెండెన్స్ ప్రకారము పిల్లల హాజరు మరియు పరిసరాలు పరిశుభ్రత వెంటిలేషన్ లెట్రిన్ బాత్రూములను పిల్లల అకామిడేషన్ పరిశీలించడం జరిగినది.కోనేరెడ్డిగారిపల్లి జిల్లా పరిషత్తు స్కూల్ సందర్శించి పిల్లలతోగ్రూపు సమావేశం ఏర్పాటు చేసిశుక్రవారం ఫ్రై డే డ్రై డే గురించి చెప్పడంజరిగినది.ఈ కార్యక్రమంలో ఎం.పి. హెచ్ ఈ ఓ శ్రీనివాసులు రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు వి. అహ్మద్ కే. కళావతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## లక్కిరెడ్డిపల్లి లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈరోజు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రారంభించిన పనుల వివరాలు ఇవి రామాపురం%-%లక్కిడిపల్లి రోడ్ నుండి ఎల్.ఆర్.పల్లి పి హెచ్ సి వరకు సిసి రోడ్ నిర్మాణంఅంచనా వ్యయం: రూ. 10 లక్షలు ప్రజలకు రాకపోకలు సులభం చేయడం, అత్యవసర వైద్య సేవలకువేగవంతమైన రవాణా అందించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.ఎల్.ఆర్.పల్లి పి హెచ్.సి కి కాంపౌండ్ వాల్ నిర్మాణంఅంచనా వ్యయం: రూ. 5 లక్షలుఆరోగ్య కేంద్రం భద్రత, శుభ్రత, భవిష్యత్ విస్తరణ దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టబడింది.ఈ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రివర్యులు, గ్రామాల అభివృద్ధి, రహదారి సదుపాయాల మెరుగుదల, ఆరోగ్య సేవల బలోపేతయ ప్రభుత్వం ప్రధాన లక్ష్యాలుగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో అమలు చేస్తామని కూడా హామీ ఇచ్చారు.ఈరోజు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com